www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 25 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు గురువారం సెప్టెంబర్ 03, 2026 పేజీలు:12 వెల.10/-

**యుద్ధంలో పరిష్కారం దొరకదు.. చర్చలు, దౌత్యమే అసలైన మార్గం : SCO సమ్మిట్ లో ప్రధాని మోదీ**



- యుద్ధక్షేత్రాల్లో పరిష్కారాలు దొరకవ్
- చర్చలు, దౌత్యమే అసలైన మార్గాలు.. ఎస్‌సీవో సమిట్‌లో ప్రధాని మోదీ
- టెర్రరిజం పట్ల డబుల్ స్టాండర్డ్స్ ఉండొద్దంటూ పాక్‌కు చురకలు

2లో

**కొండా సురేఖపై తుది నిర్ణయం అధిష్టానానిదే: మహేశ్‌కుమార్ గౌడ్**



2లో



## తెలంగాణ విమానాశ్రయాల పనులు

# వేగవంతం చేయండి

### మామునూరు, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులపై కేంద్రంతో సీఎం చర్చ

### మామునూరు భూసేకరణ పూర్తయింది: రేవంత్

- రెండు వారాల్లో మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లు
- డిసెంబరులో టెండర్ల ఖరారు.. అదే నెలలో శంకుస్థాపన
- ఆదిలాబాద్‌లో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్ కోరిన సీఎం
- ఆదిలాబాద్‌లో ఎంఆర్‌వో వసతుల ఏర్పాటుకు విజ్ఞప్తి
- రన్‌వే ఫైనలైజ్‌కు రక్షణ, పౌర విమానయాన శాఖల భేటీ
- తెలంగాణలో హెలీ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టండి
- హుస్సేన్‌సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌పై 2 వారాల్లో నివేదిక

**హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
న్యూఢిల్లీ: తెలంగాణలో ఆదిలాబాద్, మామునూరు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం (సెప్టెంబర్ 2) కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో రన్ వే ఫైనలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబరు నాటికి ఖరారు చేసి పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు.
తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలియజేశారు. హుస్సేన్ సాగర్?లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు.



2లో..

## కొండా సురేఖ అంశం అధిష్టానంతో వివరించాం.. పీసీసీ చీఫ్

**హైదరాబాద్:**
కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ అంశంపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ అంశంపై సుదీర్ఘంగా చర్చించామని తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై అధిష్ఠానానికి తగిన సమాచారం ఇచ్చామన్నాము. ఇక ఆ వ్యవహారంలో అంతిమ నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత అధిష్ఠానందేనని పీసీసీ చీఫ్ అన్నారు.




## KPHB లో గజం భూమి రూ.2.70 లక్షలు!

- హౌసింగ్ బోర్డు వేలంలో రికార్డు ధర
- 16 ప్లాట్లకు 19 మంది బిడ్డర్ల పోటీ
- కనీస ధర రూ.1.60 లక్షలు.. గరిష్ఠం రూ.2.70 లక్షలు
- గజం సగటు ధర రూ.1.79 లక్షలు
- 16 ప్లాట్లతో బోర్డుకు రూ.47.14 కోట్ల ఆదాయం
- కేపీహెచ్‌బీ భూములకు కొనసాగుతున్న భారీ డిమాండ్

2లో

## కాంగ్రెస్ 1000 రోజుల

# ప్రజా పాలన సక్సెస్




- రైతే రాజుగా కాంగ్రెస్ పాలన
- వరి సాగులో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్
- 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం
- ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తున్నాం
- బీఆర్ఎస్ హయాంలో ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారింది
- రెండేళ్లలో 15 లక్షల కొత్త రేషన్ కార్డులు
- మరో 3 లక్షల మందికి వృద్ధాప్య, వితంతు పింఛన్లు
- రాహుల్‌గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలు సంస్కారహీనం

2లో

**హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలు తీర్చేందుకు కృషి చేశామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ పాలన కొనసాగుతోందని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆయన విమర్శలు గుప్పించారు.
"రైతే రాజుగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది. వరి వేస్తే ఉరేనని ఆనాటి దొర అన్నారు. మా ప్రభుత్వం రాగానే ఆ పంటకు బోనస్ ఇస్తున్నాం. వరి సాగులో దేశంలోనే ప్రథమ స్థానం సాధించాం. గత ప్రభుత్వం నిరుద్యోగులను విస్మరించింది. గ్రూప్-1 ప్రశ్నపత్రాలను అమ్ముకున్నారు. మా ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం.

## ఖర్గేతో రేవంత్, భట్టి భేటీ.. కీలక అంశాలపై చర్చ!

**హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన పలు కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. మంత్రి కొండా సురేఖ వ్యవహారం, క్యాబినెట్ విస్తరణ, పార్టీ, ప్రభుత్వ వ్యవహారాలపై ఖర్గేతో రేవంత్, భట్టి చర్చించినట్లు సమాచారం. భేటీ అనంతరం ఖర్గే కారులోనే వైఎస్ఆర్ అవార్డుల కార్యక్రమానికి వారిద్దరూ వెళ్లారు.



## బీసీనైన నాకో న్యాయం.. ఇతరులకు మరో న్యాయమా?

- అధిష్ఠానం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నా: కొండా సురేఖ
- నన్ను రాజీనామా చేయమని ఇప్పటివరకు చెప్పలేదు
- ఇతర మంత్రులపై ఆరోపణల సంగతేంటి?
- వారిపై ఏం చర్యలు తీసుకుంటారు?
- ఖర్గే, రాహుల్, ప్రియాంకకు ఇప్పటికే రాతపూర్వకంగా తెలిపా

2లో..



## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్

- ఎటు చూసినా విధ్వంసం, వికృతమే: కేటీఆర్
- కాంగ్రెస్ పాలన కాదు.. పీడన: కేటీఆర్
- రూ.4.50 లక్షల కోట్ల అప్పులు.. అభివృద్ధి ఎక్కడ?
- రూ.50 వేల కోట్ల రుణమాఫీ హామీ.. రూ.20 వేల కోట్లే చేశారని ఆరోపణ
- రైతులకు అన్యాయం.. కాళేశ్వరంపై కక్ష: కేటీఆర్
- 'జాబ్ క్యాలెండర్' కాదు.. 'జాబ్‌లెస్ క్యాలెండర్'
- ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు
- రైతుబంధు బంద్.. 'రాహుల్ బంధు' మొదలైంది
- జల వాటాల్లో అన్యాయం జరిగితే వదిలిపెట్టం: కేటీఆర్

2లో

**హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది.




### మరోసారి రాజగోపాల్‌రెడ్డి

# సంచలన వ్యాఖ్యలు

- కాంగ్రెస్‌లో వలస నేతల పెత్తనం: రాజగోపాల్‌రెడ్డి
- అసలు కాంగ్రెస్ నేతలనే పక్కనబెడుతున్నారు
- మా ఇంట్లోకి వచ్చి మమ్మల్నే వెళ్లగొడుతున్నారు
- భవిష్యత్తులో సీఎం కావడం ఖాయం: రాజగోపాల్‌రెడ్డి
- పదవులు అవే వెతుక్కుంటూ వస్తాయి
- మంత్రి పదవి హామీ ఇచ్చి మాట తప్పారు
- పార్టీ, ప్రభుత్వ వ్యవస్థల్లో మార్పు రావాలి
- అభివృద్ధి పనులు నిలిచిపోతే గళం విప్పుతా

2లో



**హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలోని వలస నేతలు, కేబినెట్ మంత్రులను లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో పెద్ద దుమారం రేపుతున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు ఢిల్లీ చేరిన తరుణంలో కోమటిరెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు పార్టీ అంతర్గత విభేదాలను మరోసారి బట్టబయలైనట్లైంది. 'కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని ఉన్న అసలైన నేతలను పక్కనబెడుతున్నారు. వేరే పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొందరు

## కాంగ్రెస్ 1000 రోజుల పాలన సూపర్ సక్సెస్: ఉత్తమ్



- తెలంగాణ హక్కుల విషయంలో ఎక్కడా రాజీ పడలేదు
- రేవంత్ నాయకత్వంలో ప్రజలకు మంచి పాలన
- సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ధాన్యం కొనుగోలుతో సంక్షేమం
- నాలుగు ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు కోరాం
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై 152 మీటర్ల ఎత్తుకు డిమాండ్
- కేంద్రం నుంచి అనుమతులపై స్పష్టమైన హామీ వచ్చింది
- తెలంగాణ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాం

**హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన సూపర్ సక్సెస్.. తెలంగాణ హక్కుల విషయంలో ఎక్కడా రాజీపడలేదు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన సూపర్ సక్సెస్ అయ్యిందని అన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బుధవారం ( సెప్టెంబర్ 2 ) మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. తెలంగాణ హక్కుల కోసం ఎక్కడా రాజీపడలేదని అన్నారు.నాలుగు ప్రాజక్టుల కోసం పర్యావరణ అనుమతులు ఇవ్వాలని కోరామని... కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు.

2లో..



## ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ వల్ల KTR ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నడు: మంత్రి వివేక్ వెంకట స్వామి

వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని.. కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో 17 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని.. సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదల కడుపు నింపుతున్నామని ఆయన గుర్తుచేశారు. 2026, సెప్టెంబర్ 2వ తేదీన ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని.. అతని ఫ్యామిలీలో ఉన్న ప్రాబ్లమ్స్ వల్ల ఫ్రస్టేషన్ తో ఉన్నాడని మంత్రి వివేక్ వెంకటస్వామి చురకలు అంటించారు.

## యూకేలో ఎంబీఏ.. బాసర బ్రిడ్జిపై నుంచి పడి యువకుడి మృతి

**హైదరాబాద్: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
నిర్మల్ జిల్లా బాసరలో విషాదం చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం కౌల్పూర్ గ్రామానికి చెందిన రమావత్ సాయికిరణ్ (25) గోదావరి నదిలో పడి చనిపోయాడు. యూకేలో ఎంబీఏ



ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 03, 2026
www.trinetnews.com

# యుద్ధంలో పరిష్కారం దొరకదు.. చర్చలు, దౌత్యమే అసలైన మార్గం : SCO సమ్మిట్ లో ప్రధాని మోదీ



మొదటిపేజీ తరువాయి

**– యుద్ధక్షేత్రాల్లో పరిష్కారాలు దొరకవ్**
**– చర్చలు, దౌత్యమే అసలైన మార్గాలు.. ఎస్‌సీవో సమిట్‌లో ప్రధాని మోదీ**
**– టెర్రరిజం పట్ల డబుల్ స్టాండర్డ్స్ ఉండొద్దంటూ పాక్‌కు చురకలు**
**– షెహబాజ్ షరీఫ్, షీ జిన్‌పింగ్ సమక్షంలోనే భారత్ వైఖరి వెల్లడి**
**– ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాల్సిందేనని స్పష్టం**

యుద్ధభూమిలో ఏ సమస్యా పరిష్కారం కాదని, ఎలాంటి వివాదాలైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కిర్గిస్తాన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా ప్రెసిడెంట్ షీ జిన్‌పింగ్, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే మోదీ ఉగ్రవాద అంశంపై గట్టిగా గళమెత్తారు.
“ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు ఏమాత్రం తావులేదని ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో చాటిచెప్పాలి. ఉగ్రవాదానికి అందే నిధులు, నియామకాలు, తీవ్రవాద ప్రేరణ, సురక్షిత స్థావరాలు.. వీటన్నింటితో కూడిన వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది”అని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ అనుసరిస్తున్న ఉగ్రవాద మద్దతు విధానాలను పరోక్షంగా ఎండగట్టారు.

**– సార్వభౌమత్వాన్ని గౌరవించాలి**
రీజియనల్ కనెక్టివిటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల విషయంలో దేశాల మధ్య పరస్పర సహకారం ఉండాలని, అయితే అవి ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించినప్పుడే సాధ్యమవుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) గుండా సాగుతున్న ‘చైనా----పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్’ (సీపెక్) ప్రాజెక్టును ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

సెక్యూరిటీ, కనెక్టివిటీ, ఆపర్చునిటీ అనే 3 ప్రధాన సూత్రాలపై ఎస్‌సీవో కార్యాచరణ ఉండాలని, సభ్య దేశాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే అసలైన విజయమని ప్రధాని పేర్కొన్నారు. “డ్రగ్స్ అక్రమ రవాణా నేరం మాత్రమే కాదు. యువతకు, ప్రాంతీయ భద్రతకు ఒక తీవ్రమైన ముప్పు” అని హెచ్చరించారు. కాగా, పొరుగు దేశాల మధ్య సత్సంబంధాలు, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటైన ఎస్–సీవో వేదికలో ప్రస్తుతం భారత్, రష్యా, చైనా, పాకిస్తాన్‌తో పాటు మొత్తం 10 పూర్తిస్థాయి సభ్యదేశాలు ఉన్నాయి.

**– స్వదేశానికి మోదీ..**
ప్రధాని నరేంద్ర మోదీ రెండు దేశాల (ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్) పర్యటన విజయవంతంగా ముగిసింది. పర్యటనలో భాగంగా ఆయన పలు దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపడంతోపాటు బిష్కెక్‌లో జరిగిన ఎస్‌సీవో వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మంగళవారం ఆయన స్వదేశానికి తిరుగు పయనమయ్యారు. బిష్కెక్ విమానాశ్రయంలో మోదీకి కిర్గిస్తాన్ మంత్రివర్గ చైర్మన్ ఆదిల్‌బెక్ కాసిమలీవ్ వీడ్కోలు

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.
“కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు.

**దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు..**
కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయి” అని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

# బీసీనైన నాకో న్యాయం.. ఇతరులకు మరో న్యాయమా?: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

తన విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం కోసం వేచిచూస్తున్నట్లు తెలంగాణ మంత్రి కొండా సురేఖ తెలిపారు. దిల్లీలో మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. “ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశాను. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదు. నన్ను రాజీనామా చేయమని ఇప్పటివరకు చెప్పలేదు. బీసీనైన నాకు ఒక న్యాయం.. ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయం పాటిస్తారా? క్యాబినెట్‌లో ఉన్న ఇతర సామాజిక వర్గాల వారిపై పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. వాటన్నిటికీ ఏం సమాధానం చెబుతారు? ఏం చర్యలు తీసుకుంటారు? జరుగుతున్న అన్ని వ్యవహారాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ సహా అధిష్ఠాన ముఖ్యులందరికీ రాతపూర్వకంగా తెలియజేశాను. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఇవాళ ఖర్గేను కలిసిన సందర్భంగా కోరాను” అని కొండా సురేఖ అన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల ప్రజా పాలన సక్సెస్

మొదటిపేజీ తరువాయి

కోర్టు ద్వారా గ్రూప్–1 నియామకాలు ఆపాలని చూశారు. ఇటీవలే 10వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తున్నాం. గత ప్రభుత్వ బకాయిలు, అప్పులను చెల్లిస్తున్నాం. పేదలకు సంక్షేమ పథకాలు అందించాలనే తపనతో పనిచేస్తున్నాం.
బీఆర్ఎస్ నేతల ఉద్యోగాలను ఊడగొట్టారని ప్రజలను వారు రెచ్చగొడుతున్నారు. ప్రభుత్వం చేసిన ఏ కార్యక్రమాన్నీ ప్రతిపక్షాలు ప్రశంసించలేదు. ఉప ఎన్నికల్లో ఎన్ని పొర్లుదండాలు పెట్టినా కాంగ్రెస్ గెలిచింది. ఓడినా బీఆర్ఎస్‌కు జ్ఞానోదయం కాలేదు. ప్రజలు అసహ్యించుకుంటున్నా ఆ పార్టీ నేతలు మారలేదు. గతంలో బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. కేటీఆర్ హద్దు మీరి మాట్లాడితే ప్రజలు క్షమించరు. రాహుల్‌గాంధీని ఉద్దేశించి ఆయన సంస్కారహీనంగా మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు. పదేళ్లపాటు పేదలకు రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోపే కొత్తగా 15లక్షల కార్డులు ఇచ్చింది. కొత్తగా దాదాపు 3 లక్షల మంది వితంతువులు, వృద్ధులకు పింఛన్లు ఇవ్వనున్నాం” అని పొంగులేటి అన్నారు.

# యూకేలో ఎంబీఏ.. బాసర బ్రిడ్జిపై నుంచి పడి యువకుడి మృతి

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 5న తిరిగి యూకే వెళ్లాల్సి ఉంది. ఈ క్రమంలో మంగళవారం బాసర ఆలయానికి సాయికిరణ్ వెళ్లాడు. దర్శనం అనంతరం బ్రిడ్జిపై ఫొటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు నదిలో పడిపోయాడు. విషయం తెలుసుకుని కుటుంబసభ్యులు గాలింపు చేపట్టగా బుధవారం అతడి మృతదేహం లభ్యమైంది. తండ్రి రమావత్ భోజారామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ వల్ల KTR ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నడు: మంత్రి వివేక్ వెంకట స్వామి

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్ లో లక్ష కోట్ల అవినీతి జరిగిందని.. కూలిపోయే ప్రాజెక్ట్ ను కట్టారని దుయ్యబట్టారు. ఈ విషయంపై మాట్లాడటానికి.. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో జరిగిన అన్యాయంపై కేటీఆర్ ఎందుకు నోరెత్తటం లేదని మంత్రి ప్రశ్నించారు.

# వామ్మో.. పంట చేన్లలో తిరుగుతున్న పెద్ద పులి.. వీడియో చూసి వణికిపోతున్నరు !

సకినాపూర్: ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సకినాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కడపల్లి గ్రామ పంట చేన్లలో పెద్దపులి కనిపించిందన్న వార్త కలకలం రేపుతోంది. స్థానిక యువకుడు పులిని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో విషయం వైరల్‌గా మారింది.గత కొద్దిరోజులుగా పులి సంచారం ఉందన్న ప్రచారం ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. తాజాగా పులి కనిపించడంతో రైతులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ అధికారులు వెంటనే స్పందించి పులి సంచారాన్ని నిర్ధారించి, ప్రజలకు రక్షణ కల్పించాలని

# నీటిని పొలిటికల్ వెపన్‌గా వాడొద్దు: పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీఓ) సమిట్?లో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రాంతానికైనా నీరు జీవనాధారమని, దానిని ఎప్పటికీ రాజకీయ ఆయుధంగా, ఒత్తిడి సాధనంగా ఉపయోగించకూడదని అన్నారు. సింధు జలాల ఒప్పందం (ఐడబ్ల్యూటీ) అంతర్జాతీయంగా కట్టుబడి అమలు చేయాల్సిన ఒప్పందమని, దాన్ని ఏకపక్షంగా పక్కన పెట్టకూడదని పేర్కొన్నారు.
పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పాకిస్తాన్?కు అతిపెద్ద ముప్పుగా మారిందని, గత రెండున్నర దశాబ్దాల్లో ఉగ్రవాద వ్యతిరేక పోరులో 90 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని షరీఫ్ అన్నారు. 150 బిలియన్ డాలర్లకుపైగా ఆర్థిక నష్టం వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాదులకు అఫ్గానిస్తాన్ ఆశ్రయం ఇస్తున్నన్ని రోజులు శాశ్వత శాంతి సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. హార్ముజ్? జలసంధి మూసివేత వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిందని, అమెరికా -- ఇరాన్ మధ్య సయోధ్యకు పాకిస్తాన్ మధ్యవర్తిత్వం వహించిందని చెప్పారు.

**మోదీని కట్ చేసి, ఫొటో పోస్ట్**
ఎస్సీవో సదస్సు సందర్భంగా పాక్ తన వంకరబుద్ధి చాటుకుంది. సదస్సులో సభ్య దేశాల అధినేతలంతా కలిసి గ్రూప్ ఫొటో దిగగా.. అందులోంచి మోదీ తోపాటు మరికొందరు నేతలు లేకుండా ఫొటోను క్రాప్ చేసింది. తాను మధ్యలో ఉన్నట్టు కనిపించేలా చేసిన ఫొటోను పాక్ ప్రధాని షరీఫ్ షేర్ చేశారు. కానీ, మోదీ మాత్రం అందరూ ఉన్న ఫుల్ ఫొటోను షేర్ చేశారు. దీంతో పాక్ వంకర బుద్ధిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి.

# నేపాల్‌లో వెయ్యి దాటిన డెత్స్.. ఇంకా 4 వేల మంది మిస్సింగ్

**– 158 మంది భారతీయులను రక్షించిన రెస్క్యూ టీమ్స్**
**– నదుల్లో పెరిగిన ప్రవాహం.. ఫ్లాష్ ఫ్లడ్ అలెర్ట్ జారీ**

నేపాల్‌లో మృతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మంగళవారం నాటికి 1,050 మంది డెడ్?బాడీలు లభ్యమైనట్టు అధికారులు తెలిపారు. 8 జిల్లాల నుంచి భద్రతా దళాలు మృతదేహాలను వెలికితీశాయని చెప్పారు. చిత్వాన్ జిల్లాలో 321, నవల్‌పరాసి తూర్పులో 216, నవల్‌పరాసి పశ్చిమంలో 170, నువాకోట్‌లో 95, గోర్ఖాలో 65, ధాడింగ్‌లో 57, రసువాలో 41 మరియు తనహున్‌లో 38 మృతదేహాలను వెలికితీసినట్టు నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ వెల్లడించింది. అయితే, మరో 4 వేల మంది ఆచూకీ ఇంకా లభించలేదు. గల్లంతయిన వారి కోసం రెస్క్యూ బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతంలోని రెండు జలవిద్యుత్ సొరంగాల వద్దకు భారత రక్షణ బృందాలు చేరుకున్నాయి. ఇప్పటివరకు 158 మంది భారతీయులను రక్షించారు. ఇంకా వందలాది మంది కార్మికుల ఆచూకీ తెలియడం లేదు. ఇప్పటివరకు 12 వేల మందిని రక్షించారు. ఇండియన్? స్పెషల్? టన్నెల్- రెస్క్యూ టీంలు సహా విదేశీ టీం?లతో గాలింపు విస్తృతంగా చేపడుతున్నారు. ఎఅర్‌శీతీఎ

**మళ్లీ పొంచి ఉన్న వరద ముప్పు**
నేపాల్‌లో ఇంకా వరద ముప్పు పొంచి ఉంది. గిరాంగ్ ప్రాంతంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది సమీపంలోని బ్యారియర్ లేక్ నీటి మట్టాలను పెంచుతుందని చైనా వాతావరణ నిపుణులు హెచ్చరించారు. అంతేకాకుండా, హిమానీనదాలు (గ్లేసియర్స్) కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, నేపాల్‌లో సంభవించిన హిమానీనద (గ్లేషియర్) వరదల నేపథ్యంలో సిక్కిం ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ఉన్న 400కి పైగా సరస్సుల్లో అత్యంత ముప్పు ఉన్న 16 హిమానీనద సరస్సులను గుర్తించారు. గ్లేషియర్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్స్ ముప్పును ముందుగానే పసిగట్టేందుకు నీటి మట్టాలు, వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు గమనించేలా అధునాతన సెన్సార్లు, ఆటోమేటెడ్ వేదర్ స్టేషన్లు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేశారు.

**చావును దగ్గర నుంచి చూశాం..**
నేపాల్ వరదల నుంచి బయటపడిన అస్సాంకు చెందిన 8 మంది కార్మికులు సురక్షితంగా తమ స్వగ్రామాలకు చేరుకున్నారు. వీరంతా అక్కడి ‘అప్పర్ త్రిశూలి-1’ జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తుండగా, ఒక్కసారిగా వరద నీరు, బురద ముంచెత్తింది. కార్మికులు ఆహారం, నీరు లేకుండా రెండు రోజులు కొండపై గడిపారు. ఆ తర్వాత నేపాల్ సైనిక హెలికాప్టర్లు వీరిని

# మరోసారి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

మా ఇంట్లోకి వచ్చి మమ్మల్నే వెళ్లగొట్టాలని చూస్తున్నారు అంటూ పరోక్షంగా కేబినెట్‌లోని కీలక నేతలను, పార్టీలోని వలస నేతలను లక్ష్యంగా చేసుకుని ధ్వజమెత్తారు.
తనకు పదవుల పట్ల ఆశ లేదని చెప్తూనే, సమయం వచ్చినప్పుడు పదవులు అవే వెతుక్కుంటూ వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కచ్చితంగా ముఖ్యమంత్రి స్థానాన్ని అధిష్టిస్తానని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు తనకు మంత్రి పదవి ఇస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీ నెరవేరకపోవడంపై ఆయన తీవ్ర నిరాశతో ఉన్నట్లు తెలుస్తోంది.
పదవుల కంటే రాజకీయాల్లో, ప్రభుత్వ వ్యవస్థల్లో మార్పు రావడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యలను పక్కనబెట్టి సొంత ప్రయోజనాల కోసం పనిచేసే సంస్కృతి మారాలని, అభివృద్ధి పనులు నిలిచిపోవడంపై తాను గళం విప్పుతూనే ఉంటానని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలన సూపర్ సక్సెస్: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

కార్యనిర్వాహకప్రభుత్వ సేవలను తెలుసుకోవడంసీడబ్ల్యూసీలో పెండింగ్ లో ఉన్న అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు మంత్రి ఉత్తమ్. తెలంగాణ సమస్యలను ప్రస్తావించామని.. తుమ్మిడిహెట్టి పై చర్చలు జరుపుతున్నామని... 152 మీటర్ల ఎత్తులో కట్టాలని డిమాండ్ చేశామని..ఆమేరకే కట్టెందుకు అనుమతి వస్తుందనే విశ్వాసం ఉందని అన్నారు ఉత్తమ్.
సీఎం రేవంత్ నాయకత్వం లో వెయ్యి రోజుల్లో ప్రజలకు మంచి పాలన అందించామని.. ప్రజాస్వామ్యపాలన, ప్రజా పాలన వచ్చిందనే భావన తెలంగాణ ప్రజల్లో ఉందని అన్నారు ఉత్తమ్.స్వతంత్ర భారతంలో ఎప్పుడు జరగనట్లుగా తెలంగాణలో సన్నబియ్యం ఇచ్చామని... మంచి క్వాలిటీ ఇందిరమ్మ ఇల్లు, ధాన్యం కొనుగోలు ఇట్లా అనేక సంక్షేమ పాలన ఇస్తున్నామని స్పష్టం చేశారు ఉత్తమ్.

# కొండా సురేఖ అంశం అధిష్టానంతో వివరించాం.. పీసీసీ చీఫ్

మొదటిపేజీ తరువాయి

కాగా నిన్న తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత వ్యవహారాలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఢిల్లీకి వెళ్లారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో వారు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొండా సురేఖ వ్యవహారంతో పాటు పార్టీ సంస్థాగత అంశాలు, కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన తదితర అంశాలపై చర్చించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.
పార్టీ సంస్థాగత బలోపేతం, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై కూడా అధిష్టానంతో చర్చించినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో కొండా సురేఖ వ్యవహారంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఏం చర్యలు తీసుకోనుందా అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# KPHB లో గజం భూమి రూ.2.70 లక్షలు!

మొదటిపేజీ తరువాయి

గ్రేటర్ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో కేపీహెచ్‌బీకి క్రేజ్ ఎలా ఉందో మరోసారి రుజువైంది. కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలానికి భారీ స్పందన లభించింది. రికార్డు స్థాయి ధరలకు భూములు అమ్ముడయ్యాయి. ఇక్కడ చదరపు గజం భూమి గరిష్టంగా రూ.2.70 లక్షల పలికింది.
కెపిహెచ్‌బీ 7వ ఫేజ్‌లోని 16 ఎంఐజీ ఓపెన్ ప్లాట్లకు బుధవారం హౌసింగ్ బోర్డు వేలం నిర్వహించింది. ఈ వేలంలో పాల్గొనేందుకు మొత్తం 19 మంది బిడ్డర్లు పోటీ పడ్డారు. అధికారుల అంచనాలను మించుతూ వేలంలో కొనుగోలుదారులు పోటీపడి పాట పాడారు.
వేలంలో గజానికి కనీస మద్దతు ధర రూ.1.60 లక్షలుగా నిర్ణయించగా, గరిష్ఠంగా రూ.2.70 లక్షల వరకు ధర వెళ్లింది. మరో ప్లాట్ గజం రూ.2.36 లక్షలకు విక్రయమవ్వగా, రెండు ప్లాట్లు గజానికి రూ.2.06 లక్షల చొప్పున అమ్ముడయ్యాయి.వేలం ముగిసే సమయానికి గజం సగటు ధర రూ.1.79 లక్షలుగా నమోదైంది. ఈ 16 ప్లాట్ల విక్రయం ద్వారా తెలంగాణ హౌసింగ్ బోర్డుకు రూ.47.14 కోట్ల మేర భారీ ఆదాయం సమకూరింది.
వేలం ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు తెలిపింది. కేపీహెచ్‌బీ ప్రాంతంలోని ప్లాట్లకు కొనుగోలుదారుల నుంచి ఇప్పటికీ నిరంతర భారీ డిమాండ్ ఉందనడానికి ఈ వేలం ఫలితాలే నిదర్శనమని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతం పేర్కొన్నారు.

# కొండా సురేఖపై తుది నిర్ణయం అధిష్ఠానానిదే: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై తాను, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఇవ్వాల్సిన సమాచారమంతా అధిష్ఠానానికి ఇచ్చామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొండా సురేఖపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే తుది నిర్ణయం అధిష్ఠానానిదే అని తెలిపారు. బుధవారం ఆయన దిల్లీలో ఇందిరాభవన్‌లో విలేకర్లతో మాట్లాడారు.

# నకిలీ స్థిరాస్తి పత్రాల రిజిస్ట్రేషన్లకు సహకరించిన మాజీ సబ్‌రిజిస్ట్రార్ అరెస్ట్..

**పలు మోసాల కేసుల్లో కీలక నిందితుడిగా గుర్తింపు.. ఏడు కేసులకు సంబంధించి దర్యాప్తులో కీలక ఆధారాలు..**

**11 గృహ రుణ లావాదేవీల్లో రూ.4.11 కోట్ల మోసం వెలుగులోకి.. నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు..**





సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:
నకిలీ స్థిరాస్తి పత్రాలు, మోసపూరిత రిజిస్ట్రేషన్లకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కీసర మాజీ సబ్‌రిజిస్ట్రార్ ఏ9 మహమ్మద్ యూసుఫ్ – ఉర్ – రహ్మాన్ ను కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో నమోదైన పలు స్థిరాస్తి మోసం కేసుల దర్యాప్తులో ఆయన పాత్రకు సంబంధించిన కీలక ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. క్రైం నంబర్లు 723/2021, 714/2025, 419/2025, 241/2025, 195/2023, 84/2026, 928/2025 కేసుల్లో ఆయన పాత్ర వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ లోని మల్కాజ్గిరి డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజ్గిరి జోన్ డిసిపి సిహెచ్ శ్రీధర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా నకిలీ, కల్పిత, తారుమారు చేసిన స్థిరాస్తి పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించి, వాటిని తదుపరి ఆస్తి లావాదేవీలు, గృహ రుణాల కోసం ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించినట్లు డీసీపీ పేర్కొన్నారు. ముఖ్యంగా క్రైం నంబర్ 928/2025లో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులను రుణగ్రహీతలుగా వినియోగించి, నకిలీ ఆస్తి పత్రాల ఆధారంగా బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల నుంచి రుణాలు పొందిన వ్యవస్థీకృత మోసం వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు 11 మోసపూరిత గృహ రుణ లావాదేవీల ద్వారా సుమారు రూ.4.11 కోట్ల మేర నిధులు పొందినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. కీసర సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన సమయంలో పలు అనుమానాస్పద సేల్ డీడ్ల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ఆయా పత్రాలను బ్యాంకుల్లో టైటిల్, సెక్యూరిటీ పత్రాలుగా సమర్పించి రుణాలు పొందినట్లు వెల్లడించారు. రిజిస్ట్రేషన్ రికార్డులు, వివాదాస్పద సేల్ డీడ్లు, జిపిఏ, ఏజిపిఏ పత్రాలు, థంబ్ ఇంప్రెషన్ రికార్డులు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర నిందితుల వెల్లడింపుల ఆధారంగా మాజీ సబ్‌రిజిస్ట్రార్ పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. సెప్టెంబర్ 1న సాయంత్రం 6 గంటలకు యూసుఫ్–ఉర్–రహ్మాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఆయన వెల్లడింపు ఆధారంగా నివాసం నుంచి కేసులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాల ప్రతులు, ఇతర కీలక డాక్యుమెంటరీ ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం చట్టప్రకారం అరెస్ట్ చేసి, సంబంధిత ఏడు కేసుల్లో న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. గృహ రుణాల మోసం కేసులో నిందితులు నకిలీ పత్రాలతో రుణాలు పొంది కొంతకాలం ఈఎంఐ లు చెల్లించి బ్యాంకుల అనుమానం రాకుండా వ్యవహరించినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం ఈఎంఐ లు నిలిపివేయడంతో బ్యాంకులు ఆస్తులను పరిశీలించగా, కొన్ని ఆస్తులు ఉనికిలో లేకపోవడం, సర్వే, ప్లాట్ నంబర్లు తారుమారు చేయడం, నకిలీ లింక్ డాక్యుమెంట్లు ఉపయోగించడం వంటి అంశాలు బయటపడ్డాయని పోలీసులు తెలిపారు. మిగిలిన నిందితుల అరెస్ట్, నేరం ద్వారా వచ్చిన డబ్బు, ఆస్తుల గుర్తింపు, మరిన్ని మోసపూరిత లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రజలు స్థిరాస్తి కొనుగోలు లేదా గృహ రుణం పొందే ముందు టైటిల్, లింక్ డాక్యుమెంట్లు, సర్వే నంబర్లు, ప్లాట్ నంబర్లు తదితర వివరాలను సంబంధిత రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు, నకిలీ పత్రాలపై సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–100కు తెలియజేయాలని కోరారు. ఈ దర్యాప్తు మల్కాజిగిరి సీపీ బి. సుమతీ ఐపీఎస్ పర్యవేక్షణలో, జవహర్‌నగర్ ఏసీపీ ఎస్. చక్రపాణి మార్గదర్శకత్వంలో కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, ఎస్ఐ ఎస్. అనిల్‌కుమార్, సిబ్బంది నిర్వహిస్తున్నారు.

# నిషేధిత గంజాయిని కారులో తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న అశ్వాపురం పోలీసులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా విక్రయాలు వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు
ఈ క్రమంలో 01.09.2026న ఒడిశా రాష్ట్రంలోని కలిమెల నుంచి భద్రాచలం మణుగూరు ఏటూరునాగారం మీదుగా షిర్డీకి టాటా నెక్సాన్ కారులో భార్యాభర్తలు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఉన్నతాధికారుల అనుమతితో అశ్వాపురం ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి గొల్లగూడెం గ్రామ శివారులోని సీతారాం కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు ఈ సమయంలో ఒాణ 30 జు 0342 నంబర్ గల టాటా నెక్సాన్ కారును ఆపి తనిఖీ చేయగా కారు వెనుక డిక్కీలో అక్రమంగా తరలిస్తున్న 40 కిలోల 560 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుబడింది దీని విలువ సుమారు రూ. 20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు గంజాయిని తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అరబిందో బిశ్వాస్ ూా/శీ రతన్ బిశ్వాస్ వయస్సు 33 సంవత్సరాలు కలిమెల పోలీస్ స్టేషన్ పరిధి మల్కన్‌గిరి జిల్లా ఒడిశా రాష్ట్రం
సుప్రియ బిశ్వాస్ వయస్సు 26 సంవత్సరాలు అరబిందో బిశ్వాస్ భార్య
విచారణలో వారు కలిమెలలోని సాలబాగ్ గ్రామానికి చెందిన హరిశ్చంద్ర మిస్త్రీ సుశాంత్ మండల్ అనే ఇద్దరి వద్ద నుంచి గంజాయిని తీసుకుని షిర్డీలోని రోహిత్ యాబిన్ అనే వ్యక్తికి సరఫరా చేసేందుకు వెళున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు



ఈ ఘటనపై అశ్వాపురం ఎస్ఐ రాజేష్ ఫిర్యాదు మేరకు అశ్వాపురం ఇన్‌స్పెక్టర్ ఎల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు గంజాయి అక్రమ రవాణా వెనుక ఉన్న వ్యక్తులు సరఫరా నెట్‌వర్క్‌పై కూడా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు
ఈ సందర్భంగా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా విక్రయాలు వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా విక్రయాలు వినియోగానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

**ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:
మరపురాని మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం ఆమనగల్లులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజల గుండెల్లో వైఎస్సార్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన ఆశయాలను కొనసాగించడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమన్నారు. కార్యక్రమంలో



మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు దావా ధనుంజయ, కొండల్‌రెడ్డి, దాస్ నాయక్ కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, గాజుల శ్రీను, ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, శేఖర్ రెడ్డి ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, నాయకులు బాబా, అండేకర్ రాజు, రహీం, కరీం, మల్లేష్ నాయక్ వస్పుల శ్రీకాంత్, ఎండీ ఫరీద్, దేవరశెట్టి మహేష్, శ్రీధర్ నాయక్, గోపాల్ నాయక్, నాజర్, మహేష్, దుడ్డు కృష్ణయాదవ్, బొబ్బిలి, హరిలాల్, పూసల పరమేష్, అంజాత్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి.

**పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం..**

**పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసిన జనసేన కార్యకర్తలు..**



నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి నాచారం డివిజన్‌లోని సిడిఎస్ భవనంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిహారిక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత మరింతగా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ జనసేన నాయకులు రామకృష్ణారెడ్డి, జమ్మల మధు, సోమేశ్, కే. మధు, సాయికిరణ్, వి. మధు, సారయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాల కోసం పనిచేస్తాం.. కార్యకర్తలకు అన్యాయం జరిగితే పోరాడుతాం

**•రాబోయేది రాజశేఖర్ రెడ్డి యుగమే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన సొంత గ్రామమైన నార్కెట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి గౌరవ మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ మునుగోడు నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్ అభిమానులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఎలా నిలవాలో ప్రజా నాయకుడు ఎలా ఉండాలో స్ఫూర్తి నింపిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారంటే అందుకు వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలే కారణమన్నారు రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు పేదలు రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ తీసుకొచ్చిన అనేక పథకాలు దేశ చరిత్రలో నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో కరువు ఫ్లోరైడ్ సమస్యలను దూరం చేయడానికి ఉదయ సముద్రం ప్రాజెక్టును తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్‌దేనని అన్నారు గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉదయ సముద్రం ప్రాజెక్టును పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని తెలిపారు వైఎస్సార్ ఆశయాల సాధన కోసం నిరంతరం పనిచేస్తామని ఆయన మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడని తాము కూడా అదే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని రాజగోపాల్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఇతర పార్టీల నుంచి నాయకులను పార్టీలోకి ఆహ్వానించడం మంచిదేనని అయితే కాంగ్రెస్‌లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. మా ఇంట్లోకి వచ్చి మమ్మల్నే బయటకు పంపిస్తామంటే ఊరుకోమని నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగితే వారి తరఫున రాజగోపాల్ రెడ్డి పోరాడుతాడని రాబోయేది రాజశేఖర్ రెడ్డి యుగమేనని అన్నారు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:
దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని యువ నాయకుడు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ మందమల్లమ్మ చౌరస్తా వద్ద ఘనంగా నివాళు లర్పించారు.
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కుమారుడు, యువ నాయకుడు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజలకు వైఎస్సార్ అండగా నిలిచారని కొనియాడారు.
ప్రజా సంక్షేమం, రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోతాయని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి, నాయకులు రామిడి రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, మాదారి రమేష్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లప్ప లక్ష్మణ్ తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులర్పించారు

# డాక్టర్ బాసని సురేష్‌ను వరించిన జానపద విజ్ఞాన సాఫల్య పురస్కారం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:
జానపద సాహిత్య పరిషత్తు అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించే డాక్టర్ చింతపల్లి వసుంధరారెడ్డి జానపద విజ్ఞాన సాఫల్య పురస్కారం డాక్టర్ బాసని సురేష్‌కు ప్రదానం చేశారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు



విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం హైదరాబాద్ కూకట్‌పల్లిలోని కృష్ణ సింధూరి సంకల్ప లలిత కళా నిలయంలో జానపద సాహిత్య పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ చింతపల్లి వసుంధరారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఆత్మీయ అతిథిగా పమిడి కాల్వ మధుసూదన్ హాజరై డాక్టర్ బాసని సురేష్‌కు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు అకాడమీ డైరెక్టర్ ఆచార్య భట్టు రమేష్, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు పాకనాటి జ్యోతి, జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ అలీ ఖాన్, అధ్యాపకులు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్ బేరర్ సిద్ధోజు సునంద తదితరులు డాక్టర్ బాసని సురేష్‌ను అభినందించారు.

# రాజన్నపేట పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:
ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట ఎంపీ యూపీఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థిని, విద్యార్థులకు



ఉచిత యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేశారు. విద్యార్థులందరూ సమానత్వ భావనతో పాఠశాలకు హాజరై, క్రమశిక్షణతో విద్యను అభ్యసించేందుకు యూనిఫామ్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.
విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల, గ్రామ సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి, ఉప సర్పంచ్ ఉడుగుల యాదగిరి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ శంకర్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు ప్రవీణ్ రావు విజయలక్ష్మి, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మెట్‌పల్లి జువ్వాడి భవన్‌లో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:
ముక్కెర సతీష్ కుమార్ (ఎడిటర్)
మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మెట్‌పల్లిలోని జువ్వాడి భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిజువ్వాడి కృష్ణారావు



గారు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ సేవాదళ అధ్యక్షుడు లిలినాయని సురేశ్ గౌడ్, మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్ఆర్ ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ఆర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 03, 2026
www.trinetnews.com

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:** ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల సామాజిక ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణం, రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడను అనుకొని ఏర్పాటుచేసిన టేలాను వెంటనే తొలగించాలని, అనుమతి లేకుండా టేలా ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెన్నూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి సందర్శించి పాఠశాలలోని సిబ్బంది హాజరు పట్టిక, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక వాట్సాప్ గ్రూప్ తయారుచేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, గైర్హాజరు, ఇతర సంబంధిత అంశాలను ప్రతిరోజు అందించాలని తెలిపారు. మండలంలోని కత్తరశాల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్న వి.ఓ. భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో నెలకొన్న ఇసుక కొరత సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండలంలోని సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు అందేలా పనులను చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామానికి బస్సు సౌకర్యం.. ప్రజల్లో హర్షం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలన్న గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. గ్రామానికి బస్సు సర్వీస్ మంజూరు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించిన నేపథ్యంలో బుధవారం సూరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ప్రతినిధులు ఆర్టీసీ లోకల్ బస్ మేనేజర్ ధర్మసింగ్‌ను కలిసి అధికారికంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్ మేనేజర్ ధర్మసింగ్ మాట్లాడుతూ సూరారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొన్ని రోజుల్లోనే గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. సూరారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ మంజూరు కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బస్సు సర్వీస్ ప్రారంభమైతే మండల కేంద్రానికి రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులకు ఎంతో ప్రయోజనం కలగనుంది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఎల్కతుర్తిలో ఘనంగా



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, సీనియర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, మంద సుమన్, ఏఎంసీ డైరెక్టర్ గొడిశాల రాజయ్య, పాక రమేష్, మాజీ సర్పంచులు గొడిశాల యాదగిరిగౌడ్, రాజిరెడ్డి, ఎల్కతుర్తి మండల గౌడ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, ఎర్రోళ్ల జీవన్, ఎర్రోళ్ల సతీష్, వీరప్ప, శ్రీపతి సదానందం, అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# బదిలీపై వెళ్తున్న సీఐ పులి రమేశ్‌కు ఆత్మీయ వీడ్కోలు

**•నూతన సీఐ కే. శ్రీనివాస్‌కు ఘన స్వాగతం**




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సీఐ పులి రమేశ్‌కు బుధవారం పోలీసు సిబ్బంది, పత్రికా విలేకరులు, ప్రజాప్రతినిధులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. అదే సమయంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే. శ్రీనివాస్‌కు సిబ్బంది సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పులి రమేశ్, కే. శ్రీనివాస్ పరస్పరం స్వీట్లు తినిపించుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఒకరినొకరు అభినందించుకుంటూ హ్యాండ్‌షేక్ చేసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో బదిలీలు సహజమేనని, ఎక్కడ విధులు నిర్వహించినా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని వారు పేర్కొన్నారు.

**పులి రమేశ్‌కు ఆత్మీయ వీడ్కోలు :** ఎల్కతుర్తి సర్కిల్‌లో సీఐ పులి రమేశ్ అందించిన సేవలను పోలీసు సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. భవిష్యత్ విధుల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

**నూతన సీఐ కే. శ్రీనివాస్‌కు స్వాగతం :** నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే. శ్రీనివాస్‌కు పోలీసు సిబ్బంది సాదర స్వాగతం పలికారు. విధుల నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పులి రమేశ్, కే. శ్రీనివాస్ మధ్య కనిపించిన ఆత్మీయత, స్నేహపూర్వక వాతావరణం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పత్రికా విలేకరులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# ధూప దీప నైవేద్య అర్చకుల గౌరవభృతి రూ.25 వేలకు పెంచే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా: డిప్యూటీ స్పీకర్





**•అర్చకుల హక్కుల కోసం పోరాటం కొనసాగాలి: గంగు ఉపేందర్ శర్మ**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:** రవీంద్రభారతిలో బంజారా ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి వి.హనుమంతరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎమ్మెల్సీ, బంజారా సంఘం రాష్ట్ర నాయకుడు రాములు నాయక్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ డా. రామచంద్ర నాయక్, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బంజారా సంఘం నాయకులు, సేవాలాల్ సమితి రాష్ట్ర నాయకులు జయరాం స్వామీజీ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్, బంజారా ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయరాం గురుస్వామి, బాలు నాయక్, లచ్చిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. సుమారు వెయ్యి మంది గిరిజనులు, గిరిజన పూజారులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ.. 2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి దేవాదాయ శాఖ చట్టానికి సవరణ చేసి, 2008లో ధూప దీప నైవేద్య పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ అర్చక సమాఖ్య పోరాటాల ఫలితంగా ప్రారంభమైన ఈ పథకం తొలుత రూ.2,500 గౌరవభృతితో ప్రారంభమైందన్నారు. తదనంతరం అర్చక సమాఖ్య విజ్ఞప్తుల మేరకు గౌరవభృతి పెంపుదలకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ధూప దీప నైవేద్య అర్చకులకు అర్చక వెల్ఫేర్ బోర్డులో స్థానం కల్పించడం ద్వారా సంక్షేమ కార్యక్రమాలకు అవకాశం ఏర్పడిందన్నారు. అర్చకులకు అనివార్య పరిస్థితుల్లో మరణం సంభవించినప్పుడు వెల్ఫేర్ బోర్డు ద్వారా రూ.4 లక్షల గ్రాట్యుటీ అందించే అవకాశం ఉందని పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకర్ డా. రామచంద్ర నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ధూప దీప నైవేద్య అర్చకులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన పూజారులు సేవాలాల్ స్ఫూర్తితో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల ద్వారా ఆధ్యాత్మిక భావనను పెంపొందించాలని సూచించారు. ధూప దీప నైవేద్య అర్చకుల గౌరవభృతిని రూ.25 వేలకు పెంచే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ తెలిపారు. గిరిజన పూజారుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన పూజారులు, బంజారా సంఘాల ప్రతినిధులు, అర్చక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ, విద్యా కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. చిత్తాపూర్ గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. భవన నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించి, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్షల ఫలితాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనా ప్రణాళికలు రూపొందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, ఫారాల స్వీకరణ, వివరాల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో పంట కుంట నిర్మాణ పనులను పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడి పంట కుంట వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడంతో పాటు వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత పెంచుకునేందుకు సమన్వయంతో కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నెన్నెల మండల సమాఖ్య ఆధ్వర్యంలోని యూనిఫాం కుట్టు కేంద్రాలను సందర్శించి యూనిఫాం కుట్టు పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. మిగిలిన పనులను వేగవంతం చేయాలని, విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల హాజరు, ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు, ఆపార్ ఎంట్రీ తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థుల వివరాల నమోదులో ఎలాంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఏపీవో, ఏపీఎం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట లో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:** గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, వృద్ధులు తదితర అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. వైఎస్సార్‌ది ప్రజల మనసులను గెలుచుకున్న వ్యక్తిత్వమని, పేదల కష్టాలను దగ్గరగా అర్థం చేసుకుని వారికి అండగా నిలిచిన నాయకుడని వారు పేర్కొన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి, వారి కష్టాలను స్వయంగా తెలుసుకున్న నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, వార్డు కౌన్సిలర్స్ మిశీడా హరిబాబు, చిన్నంశెట్టి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి వెంకన్న బాబు, జీనుగు రవి. బూసి పాండురంగారావు, బండారు మహేష్, కానూరి మోహన్ రావు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా రామగిరి రామన్న,



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2:** మంచిర్యాల జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా జైపూర్ మండలం పెగడపల్లి సర్పంచ్ రామగిరి రామన్న ను, ఎన్నుకున్నట్టు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి తెలిపారు, మంచిర్యాల జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు మంచిర్యాల జిల్లాలోని ప్రతి సర్పంచికి కృతజ్ఞత తెలియజేస్తున్నట్టు, సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా పెగడపల్లి సర్పంచ్ రామగిరి రామన్న తెలియజేశారు

# ప్రతిభ ఉపకార వేతన పరీక్షకు దరఖాస్తు గడువు పొడిగింపు,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య,**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం క్రింద 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్ష దరఖాస్తు గడువు పొడిగించడం జరిగిందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని మోడల్ పాఠశాలలలో 2026--27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 5వ తేదీ లోగా ఆన్‌లైన్ లో హ్ట్రజూ/ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 8వ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఆన్‌లైన్ అప్లికేషన్ల హార్డ్ కాపీలను అందజేయాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జనరల్ / బి.సి. విద్యార్థులు 100 రూపాయలు, ఎస్.సి., ఎస్.టి., దివ్యాంగ విద్యార్థులు 50 రూపాయలు ఆన్లైన్ లో రుసుము చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.

నవంబర్ 2025లో ఈ పథకం క్రింద ఎంపిక కాబడి ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నూతనంగా, గతంలో ఎంపిక కాబడి ప్రస్తుతం 10, 11, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులు రెన్యువల్ కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఆన్ లైన్ లో చేసిన దరఖాస్తులను పాఠశాల స్థాయి నోడల్ అధికారి అక్టోబర్ 15వ తేదీలోగా ఆన్ లైన్ లో పరిశీలించి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో హార్డ్ కాపీ అందించాలని తెలిపారు.

అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అగ్రికల్చర్ కాలేజీలో సైబర్ నేరాల అవగాహన సదస్సు



అశ్వారావుపేట మండలంలోని వ్యవసాయ కళాశాల నందు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ డీస్పీ శ్రీ ఆర్. సతీష్ కుమార్ హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.

డీస్పీ మాట్లాడుతూ..ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేయడానికి కొత్త పంథాలను అనుసరిస్తున్నారని తెలిపారు.

డిజిటల్ అరెస్ట్ స్కామ్:లి పోలీసులు, సిబిఐ , జుణ అధికారులమని వీడియో కాల్ చేసి భయపెట్టి డబ్బులు వసూలు చేయడం పూర్తిగా మోసం. పోలీసులు ఎప్పుడూ ఇలా వీడియో కాల్ లో అరెస్ట్ చేయరని స్పష్టం చేశారు.

పార్ట్ టైమ్ జాబ్ మోసాలు ఇంట్లో ఉండి డబ్బులు సంపాదించవచ్చని టెలిగ్రామ్ వాట్సాప్ లలో మెసేజ్ లు పెట్టి మొదట కొంత డబ్బు ఇచ్చి నమ్మించి ఆ తర్వాత పెద్ద మొత్తంలో మోసం చేస్తున్నారని హెచ్చరించారు.

ఇన్వెస్ట్మెంట్ మోసాలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని నకిలీ ట్రేడింగ్ యాప్ ల ద్వారా మోసం చేస్తున్నారని, అధిక లాభాలు అంటే మోసమని గుర్తించాలని సూచించారు.

సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మోసాలతో ప్రజలను మోసం చేస్తున్నారని

అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దనఓటీపీ , బ్యాంక్ వివరాలు, ఆధార్ వివరాలు ఎవరికీ చెప్పవద్దన - ఆన్‌లైన్ లోన్ యాప్స్, మోసాలు, సోషల్ మీడియా బ్లాక్ మెయిలింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని

ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా లిష్క్ష.సైబరక్రైమ్ .స్త్రశీజ.ఇన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ గారు అలాగే అశ్వారావుపేట సీఐ పి.నాగరాజు గారు మరియు ఎస్సైలు టీ . యయాతి రాజు, దేవ్ సింగ్ లు పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై పలు సూచనలు చేశారు

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పరిపాలన పై ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుపై అశ్వారావు పేటలో సమర శంఖం పూరించిన బిఆర్ఎస్ పార్టీ.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చినటువంటి ఆర్ గ్యారంటీలు 420 హామీల పై ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో అశ్వరావుపేట పట్టణంలోభారీ ర్యాలీ తో సమర శంఖారావం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలోని ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు లిఉప్పునూతల వెంకటరమణ రావు గారు మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు అమలుకు నోచుకోలేదని ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది



ఈ భారీ ర్యాలీలో అన్నపురెడ్డిపల్లి ఎక్స్ ఎంపీపీ శ్రీమతి సున్నం లలిత పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ప్రజా సమస్యలపై వెయ్యి రోజుల ప్రజా పరిపాలనలో ప్రజల ఆశలు నెరవేరలేదని రైతులు మహిళలు నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని ఆమె పేర్కొన్నారు

ఈ కార్యక్రమం అశ్వరావుపేట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా వందలాది పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# యువత గంజాయికి దూరంగా ఉండాలి, జైపూర్ ఏసిపి ఆరే వెంకటేశ్వర్,

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: యువత గంజాయికి దూరంగా ఉండి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని జైపూర్ ఏసిపి ఆరే వెంకటేశ్వర్ అన్నారు, బుధవారం రోజున భీమారం పోలీస్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ ,తో కలిసి మాట్లాడుతూ భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వినియోగానికి అలవాటు పడిన 10 మంది యువకులను గుర్తించి వారికి గంజాయి వినియోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు, గంజాయి వినియోగ నిర్ధారణ పరీక్షల్లో గంజాయి వినియోగించినట్టు నిర్ధారణ కావడంతో, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి తరలించి, వైద్యుల పర్యవేక్షణలో వారికి చికిత్స అందించి గంజాయి వినియోగం వల్ల జరిగే అనర్థాలపై



కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, గంజాయి వినియోగించిన, సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు, కార్యక్రమంలో జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రీ-సర్వే, ఎస్.ఐ.ఆర్, ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: జిల్లాలో కొనసాగుతున్న రీ- సర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండలం ఆయెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను కోటపల్లి మండల తహసీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో చేపట్టిన రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోటపల్లి మండలం అల్గావ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ లో





భాగంగా చేపట్టిన విచారణను పరిశీలించి ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం భీమారం మండలం అంకుశాపూర్ గ్రామంలోని సమతా అగ్రో ఇండస్ట్రీస్ ను భీమారం తహసీల్దార్ సదానందం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎల్. రజిత, తో కలిసి సందర్శించి, పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ బియ్యం వివరాలను అడిగి తెలుసుకొని, సిఎంఆర్‌కు సంబంధించిన పెండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రతిపాదిత నూతన మండల రెవెన్యూ కార్యాలయం నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రీ-సర్వే పనులను సమీక్షించి, సర్వేకు సంబంధించిన వివరాలను ఫీల్డ్ రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు, అన్ని సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ,

**ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.దేవోజీ,**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: ప్రభుత్వ వైద్య కళాశాల లో ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.దేవోజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఒప్పంద ప్రాతిపదికన మార్చి 31, 2027 వరకు వాస్తవ అవసరం ఆగిపోయే వరకు / రెగ్యులర్ పోస్టులు భర్తీ అయ్యే వరకు ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్ల పోస్టుల నియామకం కోసం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హాజీపూర్ మండలం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నోటిఫికేషన్, అందుబాటులో ఉన్న పోస్టుల పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారమ్ కళాశాల వెబ్ సైట్ https://www.gmcmancherial.org/లో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వైఎస్సార్ సేవలు స్ఫూర్తిదాయకం.. శ్రీనివాస్ గౌడ్ ఆశయాలే మా బాట

**•మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లకు చీరల పంపిణీ**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ 17వ వర్ధంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీడి శ్రీనివాస్ గౌడ్ మూడో వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ డివిజన్



అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్‌జిత్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ పరిశీలకుడు షమీర్ కౌశల్, మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ వైఎస్సార్ అందించిన సేవలను స్మరించుకున్నారు. అదేవిధంగా మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం జీడి శ్రీనివాస్ గౌడ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

జీడి శ్రీనివాస్ గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు, కార్మిక వర్గాలకు అండగా నిలవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి వైఎస్సార్

**ఫకీర్పురంలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: నాంపల్లి మండలం ఫకీర్పురం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ముదిగొండ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.పేద ప్రజల ఆరోగ్యం విద్య రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు వైఎస్సార్ చూపిన సంక్షేమ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ముదిగొండ శ్రీకాంత్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు మారం వెంకట్ రెడ్డి పగిల్ల వెంకటయ్య రమేష్ కల్లల లోహిత్ రెడ్డి రవీందర్ రెడ్డి నరేందర్ రెడ్డి యాదగిరి రెడ్డి కృష్ణారెడ్డి వినోద్ యాదగిరి ఈదమ్మ బాలమ్మ గోపమ్మ లాలయ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**•చిన్నారులకు పాదరక్షలు, గ్రామస్తులకు దుప్పట్లు పంపిణి**

**అధికారులే వెళ్లని చోట జనసేన సేవ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట మండలం చెన్నాపురం దట్టమైన అడవిలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అశ్వారావుపేట జనసేన పార్టీ అరుదైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. అధికారులు సైతం వెళ్లడానికి జంకే మారుమూల అడవి ప్రాంతమైన మండలంలోని చెన్నాపురం కాలనీలో ఆదివాసీ బిడ్డల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు.

ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు ఇస్లావత్ వినోద్ కుమార్, నియోజకవర్గ నాయకురాలు ముయబోయిన ఉమాదేవి ఆధ్వర్యంలో సుమారు 45 మంది చిన్న పిల్లలకు నూతన పాదరక్షలు పంపిణీ చేశారు. అంతేకాకుండా చలికి వణుకుతున్న గ్రామస్తులందరికీ దుప్పట్లు పంపిణీ చేసి అండగా



నిలిచారు. నగరాల్లో జరిగే ఆర్భాటపు వేడుకలకు భిన్నంగా అడవి బిడ్డల చిరునవ్వుల మధ్య జరిగిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది.పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అట్టడుగున ఉన్న గిరిజనులకు సేవ చేయడమే నిజమైన పుట్టినరోజు కానుక అని మండల అధ్యక్షులు వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మల్లం రామకృష్ణ,మంగ గణేష్, గుమ్మళ్ళ పోసి బాబు, మారిన చరణ్ సాయి, కొనకళ్ళ రాజేష్, కార్యకర్తలు, పవన్ అభిమానులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా పవన్ కళ్యాణ్ 55 వ జన్మదిన వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 2: సెప్టెంబర్ 2 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన సందర్భంగా ఈరోజు జన్నారంప్రభుత్వఆసుపత్రిలో జనసేన పార్టీ నాయకులు అభిమానులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా మూగల వెంకటేష్ మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు అందరు కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ



జన్నారం మండల అధ్యక్షుడు మూగల వెంకటేష్ తో పాటు జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు కొమురవెల్లి సుందుల్ స్వరాజ్ బండారి సంజీవ్ శేఖర్ సిద్దు సుజిత్ దినేష్ తదితరులు

# గర్జనకు పరుగులెత్తిన ఇసుక ముఠా

- తిరుమలకుంట లో ఒకటి
- ఆర్లపెంట చెక్పోస్టు లో మరొకటి
- రేంజర్ తో మళ్ళీ డేంజర్ అని రుజువైంది
- పట్టు బిగించిన అటవిశాఖ రేంజర్
- ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు శ్రీనివాస్

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
రేంజర్ తో డేంజర్, నా పేరు రాసుకో శ్రీనివాసరావు, అనే కథనాలు 95 న్యూస్ లో వెలుబడినప్పటికీ అక్రమార్కులు అటవీ ఉత్పత్తులను ధ్వంసం చేస్తూ, పర్యావరణాన్ని పాడు చేసే అక్రమాలకు పాల్పడే దారిని ఎంచుకుంటున్నారని విశ్వాసనియమైన సమాచారంతో సిబ్బందితో కలిసి దమ్మపేట రేంజ్ లో మెరుపు దాడులు దమ్మపేట రేంజర్ శ్రీనివాసరావు నిర్వహించారు,
అధికారికంగా దాడులు చేసిన ఫారెస్ట్ శాఖకు తిరుమల కుంట బీటు పరిధిలో రెడ్డిగూడెం సమీపంలో ఉన్న వాగుల నుంచి ఇసుకను తరలిస్తున్న ముఠా దమ్మపేట రేంజర్ శ్రీనివాసరావు ను చూసి ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు, బ్రతికుంటే బలుసాకైనా తిని బ్రతకొచ్చు రా నాయనా అంటూ వాగులేమ్మట తుప్పలమ్మట కింద పడుతూ లేస్తూ పరుగులు తీశారు,
పరిగెత్తిన వారిని పట్టుకోలేకపోయినప్పటికీ చాక సక్యాంగా సమయపాలన పాటించి లోడు చేసి ఉన్న ఇసుక ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని దమ్మపేట అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు,
వాహన రిజిస్ట్రేషన్ ఆధారంగా తీసుకొని కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు సమాచారాన్ని ప్రచురింప చేశారు,
అదే కోణంలో పరిశోధన చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు సిగ్నల్స్ కూడా లేని ప్రాంతంలో బహు జాగ్రత్తగా ప్రత్యేక గస్తీ నిర్వహించారు,



తన రేంజ్ లో ఎలాంటి అక్రమాలకు ఎవరు పాల్పడకూడదు, అక్రమాలను పూర్తిస్థాయిలో అరికట్టాలన్న ఉద్దేశంతోటి రేయింబవళ్లు విధులు నిర్వహిస్తున్న ఎక్కడి నుంచి తెస్తున్నారో తెలియదు గాని క్రమంలో పాల్వంచ రోడ్డు వైపు నుంచి దమ్మపేట వైపు వస్తున్న ట్రాక్టర్ను అడ్డుకునే ప్రయత్నంలో అక్రమార్కులు ఒక్కసారిగా చెక్ పోస్ట్ లో రేంజ్ లో చూసి భయభ్రాంతులకు గురై గుండెల్లో గుబులు పుట్టింది, విచారిస్తున్న క్రమంలో కొందరు వెనుక నుంచి పారిపోయిన సందర్భాలు ఉన్నాయని అటవీ శాఖ అధికారులు చెప్పుకొస్తున్నారు,
ఆర్లపెంట చెక్పోస్ట్ నుంచి మరో ఇసుక ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని అటవీశాఖ కార్యాలయానికి తరలించారు,
స్థానిక ప్రజలతో పాటు దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ అధికారులు కూడా రేంజర్ కు సహకరిస్తే పూర్తిగా భారీ స్థాయిలో అటువీశాఖలో జరుగుతున్న అక్రమాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు సహకరించే పరిణామాలు పుష్కలంగా ఉన్నాయని అన్ని పనులు సైతం బహిర్గత ప్రశంసలు వెలువెత్తుతున్నాయి, ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పుకుంటూ అధికార ప్రతిఫలాన్ని ఉపయోగిస్తూ వర్గ బేధాలు మొదలవడం వల్లనే అక్రమాల గుట్టురట్టైందని దమ్మపేట రేంజిలో గుసగుసలు వినిపిస్తున్నాయి, దమ్మపేట ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు ను వివరణ కోరగా అటవిశాఖ ఉత్పత్తులను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని, తన రేంజ్ పరిధిలో అక్రమాలకు పాల్పడితే ఎంతటి అధికార బలం ఉన్నను ఉపేక్షించేది లేదని పర్యావరణాన్ని ప్రోత్సహించే క్రమానికి అటువైసేక ప్రధాన కీలక పాత్ర వహిస్తుందని, అటవీ శాఖలో బాధ్యతలు నిర్వహించడం గర్వకారమైన విషయమని, అటవీ వన్యప్రాణులను తన సోదరులు గాను, వృక్షాలను సోదరీమణులుగాను భావిస్తూ ప్రత్యక్షణం పరితపిస్తూనే ఉంటానని తెలియజేశారు,
అధికారికంగా ఉన్నత స్థాయి అధికారుల నుంచి అనుమతులు తీసుకొస్తే ఫారెస్ట్ శాఖకు ఎలాంటి అభ్యంతరాలు లేవని అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన శిక్షలు అనుభవించవలసి వస్తుందని, అధికార యంత్రంగానికి అక్రమాలకు పాల్పడినందుకు ఫైన్ కూడా కట్టవలసి వస్తుందని ప్రస్తుత చట్టాలను ఉద్దేశించి ఎవరు కూడా చెట్లు నరకటం అటవీ సంపదను ధ్వంసం చేయడం, అక్రమాలకు పాల్పడుద్దని దమ్మపేట రేంజర్ శ్రీనివాసరావు స్థానిక రేంజ్ ప్రజలకు సూచనలు ఇచ్చారు,

### కొందరు విమర్శ అందరూ ప్రశంస

రేంజర్ శ్రీనివాసరావు తో ప్రస్తుతం తలనొప్పిగా మారిందని, ఎలాంటి అక్రమాలకు పాల్పడిన తక్షణమే స్పందించి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నారని, చెట్లు నరికిన, వాగుల్లో వంకల్లో అటవీ పరిసర ప్రాంతాల్లో ఇసుకను తరలించిన వాహనాలను సీజ్ చేస్తున్నారని అధికార ప్రజా ప్రతినిధుల మాటను కూడా ఆలకించటం లేదని విధి నిర్వహణ భాగంగా ఖచ్చితమైన ఆఫీసర్ ఉండటం వల్ల అక్రమార్కుల ఆటలు సాగటం లేవని దమ్మపేట రేంజ్ పరిధిలో గుసగుసలు వినిపిస్తున్నాయి,
కొందరు మాత్రం నిక్కర్చైన అధికారి సరైన సమయంలో దమ్మపేట రేంజర్ గా వచ్చారని చూస్తుండగానే మాయమైపోతున్న అటవీ సంపదను కాపాడుందుకే రావటం సంతోషంగా ఉందని, ఇలాంటి అధికారి లేకపోతే పూర్తి స్థాయిలో అటవీ సంపద కనుమరుగైపోతుందని ఇలాంటి అధికారి జిల్లా స్థాయిలో ఉంటే జిల్లాని పరిరక్షణగా చూడటంలో ఖచ్చితమైన నియమాలు పాటించడంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోలేదని ఉన్నత స్థాయి అధికారిగా మారాలని పలువురు కోరుకుంటున్నారు,

# కాంగ్రెస్ గుండాయిజం నడవదు.. బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్లరంగు పూయడం హేయం
- బీజేపీ నాయకుడు అందె బాబాయ్య ఆగ్రహం.. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు బీజేపీపై దాడులకు పాల్పడుతోందని బీజేపీ నాయకుడు అందె బాబాయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ గుండాయిజం దౌర్జన్య రాజకీయాలు బీజేపీ ముందు నడవవని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు షాద్‌నగర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమం అనంతరం అందె బాబాయ్య మీడియాతో మాట్లాడారు.
బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసి నల్లరంగు పూయడం కాంగ్రెస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అందె బాబయ్య మండిపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీని భయపెట్టాలని చూస్తే తగిన రీతిలో ప్రజల మధ్యనే సమాధానం చెబుతామని అన్నారు.
పేద విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుతోంది.




ఫీజు రీయింబర్స్మెంట్. స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. రూ.15 వేల కోట్ల నుంచి రూ.16 వేల కోట్ల వరకు బకాయిలు ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బకాయిల కోసం విద్యార్థులు కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి అని అందె బాబాయ్య పేర్కొన్నారు.
అదేవిధంగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న 22ఏ భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల రైతులు తమ భూములను వినియోగించుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే 22ఏ సమస్యపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు.
సంత్ రవిదాస్ చిత్రపటంపై దాడి హేయం
దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్లరంగు పూయడం అత్యంత హేయమైన చర్య అని అందె బాబాయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుల చిత్రపటాలను అవమానించడం ద్వారా కాంగ్రెస్ నాయకులు సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.
ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని. ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ మేరకు బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు అందె బాబాయ్ తెలిపారు. ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
మేము గాంధీ భవన్‌ను ముట్టడించడం పెద్ద విషయం కాదు. కానీ మాది సంస్కారవంతమైన పార్టీ. ప్రజాస్వామ్య పద్ధతిలోనే పోరాడుతాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నీతి. నిజాయితీతో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం అని అందె బాబాయ్య అన్నారు.
ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల బకాయిలు విడుదల చేయడం 22ఏ భూముల సమస్యను పరిష్కరించడం. సంత్ రవిదాస్ చిత్రపటాన్ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవడం వంటి డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని అందె బాబాయ్య డిమాండ్ చేశారు.

# శత్రువులు సైతం మెచ్చిన మహానేత వైఎస్సార్

- షాద్‌నగర్‌లో ఘనంగా 17వ వర్ధంతి
- నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శెంకర్. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శత్రువులు సైతం అభినందించే గొప్ప నాయకుడని షాద్‌నగర్ ఎమ్మెల్యే. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని ఫరూక్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించి నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా జరిగిన సభకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. వైఎస్సార్ అభిమానులు భారీగా హాజరయ్యారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రాజశేఖర్‌రెడ్డి అంటే సంక్షేమం.. సంక్షేమం అంటే






రాజశేఖర్‌రెడ్డి. అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ. ఫీజు రీయింబర్స్‌మెంట్. రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు పేదలు రైతులు విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని అన్నారు.
2009 సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్సార్ మృతి చెందినా ఆయన అందించిన సంక్షేమ పాలన ప్రజాసేవలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని శంకర్ పేర్కొన్నారు.
మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల హృదయాల్లో వైఎస్సార్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సంక్షేమానికి సంతకం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన స్థానిక నేత ఇబ్రహీంను అభినందించారు. అనంతరం బాలికల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.
కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మామిడి శ్యామ్‌సుందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం. వైస్ చైర్మన్ అందే మోహన్. మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి. బాబర్ ఖాన్. రఘునాయక్. బాలరాజుగౌడ్. శివశంకర్‌గౌడ్. తదితర ప్రజాప్రతినిధులు. కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాప్ ని తనిఖీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు

- ఫర్టిలైజర్ షాప్ ని తనిఖీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
మంగళవారం యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు అనే విషయం తెలుసుకొని చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తో కలిసి పట్టణ కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు, అనంతరం రైతులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఎవరు అధైర్య పడకండి, రోజు యూరియా వచ్చేటట్లు అధికారులు మాట్లాడి తెప్పిస్తానని రైతులకు హామీ



ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం మార్కెట్ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సిములు, బల్ రెడ్డి, అన్నం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చౌదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఒత్తిళ్లకు తలొగ్గని జిహెచ్ఎంసి.. నిబంధనల అమలుకు ప్రజల సంపూర్ణ మద్దతు

- సీజ్ చేసిన నిర్మాణంపై ఒత్తిళ్లు ఎందుకు?
- విధుల్లో ఉన్న జిహెచ్ఎంసి సిబ్బందిని వేధించడం సమంజసమేనా?
- నిబంధనల ప్రకారమే జిహెచ్ఎంసి చర్యలు.. అయినా ఎందుకు పదేపదే ఫోన్లు?




**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది.
నిర్మాణాల్లో నిబంధనల ఉల్లంఘనలు ఉంటే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం సహజం.అయితే చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్న అధికారులపై వ్యక్తిగత ఒత్తిళ్లు, ఫోన్ కాల్స్ ద్వారా ఇబ్బందులు ఎదురైతే పరిస్థితి ఏమిటి?
ప్రభుత్వ ఉద్యోగి విధులను ప్రశాంతంగా నిర్వర్తించే హక్కును కూడా గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై లేదా?

### - చట్టప్రకారం చర్యలు.. అధికారుల విధుల్లో జోక్యం ఎందుకు?

హైదరాబాద్ బేగంపేట్‌లోని 1-11-111/6/జ, బేగంపేట్, హైదరాబాద్--500016 చిరునామాలో ఉన్న నిర్మాణంపై జిహెచ్ఎంసి అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. నిర్మాణానికి సంబంధించిన ఫిర్యాదులు, అనుమతులు, నిబంధనల పరిశీలన అనంతరం అధికారులు సీజ్ ప్రక్రియ చేపట్టారు. ఈ భవనంలో ప్రస్తుతం ఎస్వి రిబర్త్ హాస్పిటల్,కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో, రోగులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం.
అయితే నిర్మాణానికి సంబంధించిన పాత యజమాని సీజ్ చర్యలపై అసంతృప్తితో జిహెచ్ఎంసి సిబ్బందికి పదేపదే ఫోన్లు చేస్తూ, అధికారుల విధులకు ఇబ్బంది కలిగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు చట్టప్రకారం తమ విధులు నిర్వహిస్తుంటే వారిపై వ్యక్తిగత ఒత్తిళ్లు తీసుకురావడం ఎంతవరకు సమంజసం? నిర్మాణాన్ని విక్రయించిన అనంతరం కూడా అదే అంశంపై అధికారులపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### - చట్టం అందరికీ సమానం.. అధికారుల విధులకు ప్రజల మద్దతు అవసరం

నిర్మాణ నిబంధనల అమలు, ప్రజల భద్రత, అనుమతుల పరిశీలన వంటి అంశాల్లో జిహెచ్ఎంసి అధికారులు బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది. ఒకవేళ అధికారుల చర్యలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, సంబంధిత పత్రాలు మరియు ఆధారాలతో చట్టబద్ధమైన మార్గంలో ప్రశ్నించవచ్చు. కానీ ఫోన్ కాల్స్, వ్యక్తిగత ఒత్తిళ్లు లేదా అధికారుల విధులకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు సమస్యకు పరిష్కారం కావు.
ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజా విధుల్లో భాగంగా పనిచేస్తున్న సమయంలో వారిని అనవసరంగా ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు న్యాయం? చట్టం ఎవరికీ చుట్టం కాదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అనే విధానంలో జిహెచ్ఎంసి అధికారులు ముందుకు సాగడం అభినందనీయం. నిజానిజాలు అధికారిక రికార్డులు, అనుమతులు, సీజ్ ప్రక్రియ మరియు సంబంధిత పత్రాల ద్వారానే తేలాలి. జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, చట్టప్రకారం తమ విధులు నిర్వర్తించేందుకు ప్రజల సంపూర్ణ సంఘీభావం ఉండాలి.

# షాద్‌నగర్‌లో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



### రైతు సంక్షేమమే వైఎస్సార్ లక్ష్యం - వైఎస్సార్‌సీపీ యువనేత శీలం శ్రీను

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు శీలం శ్రీను పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా సోమవారం షాద్‌నగర్ పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ.. సంక్షేమానికి మారుపేరుగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. 2004 నుంచి 2009 వరకు ముఖ్యమంత్రిగా ఆయన అందించిన పాలన స్వర్ణయుగమని గుర్తుచేశారు. పేద రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్. ఆరోగ్యశ్రీ వంటి విప్లవాత్మక పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. 2009 సెప్టెంబర్ 2న రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ పావురాలగుట్ట హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మనల్ని విడిచివెళ్లినా. ఆయన అందించిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైఎస్సార్ విరాభిమాని రమాదేవి. నాయకులు పత్తి సంతోష్. భైరంపల్లి ఉప సర్పంచ్ కుంటోళ్ల నరేష్, జహంగీర్. ఈదులపల్లి నర్సింహా. మనసాని రాంరెడ్డి. ఇసాక్. ఆవ శివ. చెన్నయ్య గౌడ్. ప్రవీణ్. సందీప్. ప్రకాష్ చారి. వెంకటేష్. గిరిబాబు, శ్రీనివాస్ రెడ్డి. నయూమ్ మరియు వైఎస్సార్ అభిమానులు. కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

త్రినెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం సెప్టెంబర్ 03, 2026
www.trinetnews.com

# రామాపురంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
రామాపురం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో వ్యవసాయం, సంక్షేమం, వైద్యం, విద్య, ఉపాధి, సాగునీటి రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు.రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడంతో పాటు రైతు రుణమాఫీ, విద్యుత్ బకాయిల రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. జలయజ్ఞం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సాగునీటి వసతుల విస్తరణకు పెద్దపీట వేశారని



పేర్కొన్నారు. పోలవరం, ప్రాణహిత వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఆయన హయాంలోనే శ్రీకారం చుట్టారని అన్నారు.
వైద్యరంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలు, విద్యారంగంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, ట్రిపుల్ ఐటీలు వంటి పథకాలు, సంస్థలను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం, పావలా వడ్డీ, మహిళా సంక్షేమ పథకాలు, రాజీవ్ యువకిరణాలు, రాజీవ్ ఉద్యోగశ్రీ వంటి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు భట్టు శ్యామ్, రామాపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నలబోతు సత్యనారాయణ, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాస్కర విజయ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ హస్నా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గన్నా అశోక్, కాంగ్రెస్ నాయకులు భట్టు సంతోష్ తోళా నాయక్, పాయిలి నరసింహారావు, రామాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ రహీం, తాడేపల్లి లింగయ్య, షేక్ కాసిం, రాయబారపు కృష్ణ, షేక్ గౌస్, చిర సురేష్, గూడెపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు కోదాడ బీజేపీ నేతల జన్మదిన శుభాకాంక్షలు



**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కోదాడ బీజేపీ నాయకులుహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా పవన్ కళ్యాణ్ ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. సామాజిక బాధ్యత, ప్రజాసేవతో పాటు యువతలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారనిపేర్కొన్నారు.స్వయం కృషితో రాజకీయాల్లో ఎదిగిన పవన్ కళ్యాణ్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, సినీ రంగంలో విశేషమైన అభిమానాన్నిసంపాదించుకున్న ఆయన రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవను ప్రధాన లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని పవన్ కళ్యాణ్ గౌరవిస్తూ, మోదీ విధానాల పట్ల తన అభిమానం, మద్దతును పలుమార్లు వ్యక్తం చేశారని నాయకులు గుర్తుచేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ కార్యకర్త గంగిరెడ్డి రాకేష్ రెడ్డి, బీజేపీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు భట్టు వినోద్, చిలుకూరు మండల బీజేపీ అధ్యక్షుడు పారెల్లి మహేశ్ తదితరులు పాల్గొని పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కరివిరాల గ్రామవాసి అల్లాడి.సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
:నడిగూడెం :సంఘ సేవ కార్యక్రమాలు సోషల్ సర్వీస్ లో, సమాజసేవలో అల్లాడి సత్యనారాయణ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్ను బొగ్గులకుంటలోనితెలంగాణ సరస్వత భవన్లో జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకుల రమేష్, గూడూరుచెన్నారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత, పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గూడెపుకుంట తండా ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తానుచేస్తున్న వృత్తికి న్యాయం చేస్తూ సంఘసేవ కార్యక్రమంలో చురుకుగా



పాల్గొంటూ, సోషల్ సర్వీస్ లో సమాజానికి సేవ సేవ చేస్తున్నందుకు సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకిత భావంతో సేవలందిస్తూ సమాజ అభివృద్ధికి పునరంకితం అవుతానని వెల్లడించారు. అనంతరం డాక్టరేట్ ఆవార్డు పొందిన అల్లాడి సత్యనారాయణగారిని పి ఆర్ టి యు టి యస్ మండల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాసాని నాగేశ్వరరావు బత్తిని గోపి సీనియర్ నాయకులు సామినేని శ్రీనివాసరావు పొలూరి శ్రీనివాస రెడ్డి రణబోతు నర్సిరెడ్డి ఎరగాని వెంకన్న , ఏడుకొండలు అంబేద్కర్ పరుశరామ్ పీర్ సాహెబ్ పిచ్చయ్య తదితరులు శుభాకాంక్షలు,అభినందనలు తెలిపినారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు.బుధవారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఆసుపత్రిలో ఎదురవుతున్న సమస్యలను రోగులు, వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి



సూపరింటెండెంట్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. వైద్యులు సమయానికి విధులకు హాజరై రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని కోరారు. రోగుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తే తమ పార్టీ సహించబోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మడే సంతోష్, లక్పతి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్లోరోక్విన్ బాధితుల ను పరామర్శ

## ఎమ్మెల్యే శిరీష దేవి

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
క్లోరోక్విన్ బాధితులను రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి
వైద్యసేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన సహించేది లేదని అన్నారు ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీలోని గుల్లగుప్ప గ్రామంలో ఆమె బుధవారం మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య సౌజన్యంలో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇటీవల మలేరియాతో చనిపోయిన విద్యార్థిని మడవి జమున 7 మృతిపై ఆరా తీశారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెంటనే కలెక్టర్ తో మాట్లాడిన



ఆమెమృతురాలి కుటుంబానికి సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహారం చేస్తే సహించేది లేదన్నారు. గ్రామంలో ఎంతమందికి క్లోరో క్విన్ మాత్రలు వేసారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు అందులో 40 మంది పెద్దవారికి 30 మంది చిన్నారులకు మాత్రలు వేసినట్లు సిబ్బంది తెలిపారు అక్కడ నుండి వైద్య సేవలు పొందుతున్న బాధితులను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్న ఆమె మరింత మెరుగైన వైద్యం అందించాలనిసూచించారు. బాధితుల్లో ఎంతమందికి మలేరియా సోకింది వారికి ప్రత్యేక వైద్య సహాయ చర్యలు ముమ్మరం చేయాలన్నారు దీంతో ఆసుపత్రి యాజమాన్యం 6 గురికి మలేరియా సోకినట్లు మిగిలిన వారికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. వారికి కూడా ఎలాంటి ఇబ్బంది లేదని వారిని కూడాడిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
వలిగొండ: మండల పరిధలోని నాగారం గ్రామ వాస్తవ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ బెలిదే నాగేశ్వర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గశాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని, కుటుంబ



సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మల్లెపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
వలిగొండలోని మల్లేపల్లి గ్రామంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



రూ.40 లక్షల నిధులతో నిర్మించిన డ్రైనేజ్ రూ.10 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డుపనులు పూర్తికావడంతో వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.అదేవిధంగా రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న మహిళా శక్తి భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ భీమా నాయక్, పి ఎ సి ఎస్ చైర్మన్ గరిసె రవి, స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహాదేవ్ గౌడ్, ఉప సర్పంచ్ మలుగ మాధవి--వెంకటేష్, పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు, ఐటి పాముల రవీంద్ర, మాజీ జెడ్పిటిసి వాకిటి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్,జక్క జంగారెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి, మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ , పాశం సత్తిరెడ్డి,గుండు దానయ్య గౌడ్ , వెల్వర్తి సర్పంచ్ చెముడాల నర్సింగ్ యాదవ్ ,మీసాల ముత్యాలు,ఉక్కుర్తి స్వామి,మహిళా సంఘం అధ్యక్షురాలు ఎస్.కె నస్లీన్, హైమావతి అలివేలు ఎస్ యాదమ్మ, వివో ఏ అరుణ, బుంగభట్ల యాదలక్ష్మి సుధాకర్, పల్లెర్ల లక్ష్మయ్య, మల్గా రాములు, రేగు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
భువనగిరి పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై బిజెపి కార్యకర్తలు దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలి కానీ దాడులకు విధ్వంసాలకు పాల్పడటం ఏమాత్రం సమర్థ నియం కాదు ప్రజా సమస్యల



పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలనుఅవమానించడమే అలాంటి ఘటనలో ప్రజలలో భయాందోళనలు కలిగించడంతోపాటు రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తాయి దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టరీత్య ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరుతున్నానుభవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భువనగిరి నియోజకవర్గంలో శాంతియుతవాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరుతున్నాను రాజకీయ కక్షలు దాడులకు తావు లేకుండా ఇలాంటి దాడులు పునరావతం కాకుండా చూసుకోవాలనికోరుతున్నాను

# ఖర్గేతో రేవంత్, భట్టి భేటీ.. కీలక అంశాలపై చర్చ!

దిల్లీ: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే (=వఝుత్ష్ర =వసుసుఎ)తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన పలు కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. మంత్రి కొండా సురేఖ వ్యవహారం,



క్యాబినెట్ విస్తరణ, పార్టీ, ప్రభుత్వ వ్యవహారాలపై ఖర్గేతో రేవంత్, భట్టి చర్చించినట్లు సమాచారం. భేటీ అనంతరం ఖర్గే కారులోనే వైఎస్ఆర్ అవార్డుల కార్యక్రమానికి వారిద్దరూ వె[illegible]రు.

# మర్రివానిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
ఇల్లంతకుంట మండలం మర్రివానిపల్లి గ్రామంలో జమ్మికుంటకు చెందిన ఆదిత్య, అమృత హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ భరత్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ గ్రీష్మ




(గైనకాలజిస్ట్) రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.రోగులకు ఉచిత షుగర్ పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలు నిర్వహించడంఅభినందనీయమని పలువురు పేర్కొన్నారు.శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ సర్పంచ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కడారి పద్మ-నవీన్, వార్డు సభ్యులు జుజాటి శ్రీవాణి, ఎడ్ల చిరంజీవి, ఎరుబాటి నాగరాజు, రౌతు రాజేష్, కోడం సంజీవ్, బైరి రవీందర్, ఏనుగు శోభారాణితో పాటు గ్రామ పెద్దలకు ఆదిత్య, అమృత హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్‌లోనూ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపయోగపడేలా వివిధ గ్రామాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించేందుకు తమ యాజమాన్యం ముందుంటుందని తెలిపారు.

# సొంత డబ్బులతో లీఫ్ట్ పనులకు మరమ్మత్తులు

## సర్పంచ్ దున్న శ్రీనివాస్.



**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 2:**
:నడిగూడెం మండల పరిధిలోని సాగర్ ఎడమ కాలువ ఎల్.34 లిఫ్ట్ పంపులకు స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ సొంత డబ్బులతో మరమ్మతు చేపించి బుధవారం నడిగూడెం బస్టాండ్ సారంగయ్య చెరువులకు నీటిని విడుదల చేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తాగునీటి అవసరాల కొరకు చెరువులను నింపటానికి నీటిని విడుదల చేయడం జరిగిందని గ్రామంలో నీటి ఎదడి లేకుండా ఉంటుందన్నారు.ఉపసర్పంచ్ ఏలూగురి నాగరాజు వార్డు సభ్యులు దున్న లింగయ్య గుండు మహేందర్

# టెక్ లేఆఫ్‌లు: ఇంకా 4 నెలలు ఉండగానే..

# 1.23 లక్షల ఉద్యోగాలు ఉఫ్..!

**గతేడాది మొత్తం 1,22,606 మంది.. ఈ ఏడాది 8 నెలలోనే 1,23,300**




### ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించిన సంస్థలు

| | | |
|---|---|---|
| ORACLE | ఒరాకిల్ | 21,000 |
| amazon | అమెజాన్ | 17,267 |
| DELL | డెల్ | 11,000 |
| Meta | మెటా | 10,400 |
| Microsoft | మైక్రోసాఫ్ట్ | 4,800 |

కృత్రిమ మేధ కారణంగా కంపెనీల్లో శ్రామికశక్తి స్వరూపమే మారిపోతోంది. ఈ కొత్త సాంకేతికతపై భారీగా పెట్టుబడులు పెడుతున్న టెక్ సంస్థలు సహా పలు కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటిస్తూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా గతేడాది మొత్తంగా 1,22,606 మంది సిబ్బందిని కంపెనీలు తగ్గించుకోగా.. ఈ ఏడాది 8 నెలల్లోనే 1,23,300 మందికి లేఆఫ్‌లు ఇచ్చాయి. 289 సంస్థలు వీరిని తొలగించినట్లు ఝుఎశీటటం.టఎఱ (లేఆఫ్స్ ట్రాకర్) తేల్చింది. ఇంకా నాలుగు నెలలు మిగిలి ఉండగానే.. గత ఏడాది కంటే కోతలు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

### లేఆఫ్‌లకు కారణాలివే..

- ఖర్చులు తగ్గించుకోవడం
- వ్యవస్థలను టెక్నాలజీతో సరళీకరించడం
- మూలధనాన్ని కృత్రిమ మేధ, అధికవృద్ధి రంగాల వైపు మళ్లించడం

zomato ఫుడ్ డెలివరీ సంస్థ జోమాటో 250 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది.

ఈ తొలగింపులు కొనసాగుతున్నాయని ఐటీతో సహా పలు కంపెనీలు చేసిన ప్రకటనలను బట్టి తెలుస్తోంది.

# ఉబర్‌లో లేఆఫ్‌లు..

# 3,300 మందికి ఉద్వాసన





అమెరికాకు చెందిన ప్రముఖ క్యాబ్ సేవల సంస్థ ఉబర్ టెక్నాలజీస్ (ఖఎవతీ శ్రీఝఎశీటటం) లేఆఫ్‌లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తగా 3,300 మందిని తప్పిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా మొత్తం ఉద్యోగుల్లో 10శాతం మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు తెలిపింది. మేనేజ్‌మెంట్‌లో లేయర్లు తొలగించడంతో పాటు రైడ్ షేరింగ్, డెలివరీ, రోబోట్యాక్సీ వ్యాపారాలపై పెట్టుబడులను సమీక్షించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మేరకు కంపెనీ సీఈవో దారా ఖోస్రోషాహి ఉద్యోగులకు ఇ-మెయిల్ పంపారు. స్థానిక నిబంధనలు అనుసరించాల్సిన దేశాలు మినహా లేఆఫ్‌ల సమాచారం ఆయా ఉద్యోగులకు చేరవేసినట్లు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఉబర్ వృద్ధి పథంలో పయనించే క్రమంలో సమన్వయం కోసం మరిన్ని అంచెలు ఏర్పాడ్డాయని, ప్రస్తుత పరిస్థితుల్లో అవి ఉపయోగపడడం లేదని ఉబర్ సీఈవో తన లేఖలో పేర్కొన్నారు. ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో 20 శాతం మేనేజర్లను తగ్గించకోనున్నట్లు ఉబర్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇందులో కొందరిని వ్యక్తిగత రోల్స్‌కు పరిమితం చేయనున్నారు. అయితే, వారిలో ఎంతమందిని లేఆఫ్ చేసేదీ మాత్రం ఉబర్ వెల్లడించలేదు. మేనేజర్ బాధ్యతల్లో లేనివారిపైనా వేటు వేయనుంది.

టెక్ లేఆఫ్‌లు: ఇంకా 4 నెలలు ఉండగానే.. 1.23 లక్షల ఉద్యోగాలు ఉఫ్..!

రిమోట్ వర్క్ విధానాన్ని దాదాపు ముగించింది. భవిష్యత్తులో కేవలం 1% మందికి మాత్రమే రిమోట్ పని అనుమతి ఉంటుందని, మిగిలిన ఉద్యోగులు ఆఫీసుకు రావాల్సిందేనని ఉబర్ స్పష్టంచేసింది. సీఈవో స్థాయి నుంచి 7 కంటే ఎక్కువ లేయర్ల దిగువన ఉన్న ఉద్యోగుల సంఖ్యను 20 శాతం, ఒకరిద్దరు మాత్రమే ఉండే మైక్రోటీమ్‌ల సంఖ్యను దాదాపు 50 శాతం తగ్గిస్తున్నట్లు ఉబర్ సీఈవో తెలిపారు. తాజా నిర్ణయంతో ఉబర్ ఉద్యోగుల సంఖ్య 30 వేలకు పరిమితం కానుంది. 2021లోనూ దాదాపు ఇదే సంఖ్య ఉంది. లేఆఫ్‌ల విషయంలో ఏఐ ప్రస్తావన తీసుకురానప్పటికీ.. కార్యకలాపాల్లో ఏఐ వినియోగాన్ని

- ప్రపంచవ్యాప్తంగా 3,300 ఉద్యోగాల కోత
- మొత్తం ఉద్యోగుల్లో 10% మందిపై వేటు
- పునర్వ్యవస్థీకరణలో భాగంగా నిర్ణయం
- మేనేజ్‌మెంట్ లేయర్ల తగ్గింపు
- మేనేజర్ల సంఖ్య 20% తగ్గింపు
- రైడ్ షేరింగ్, డెలివరీ పెట్టుబడుల సమీక్ష
- రోబోట్యాక్సీ వ్యాపారంపైనా సమీక్ష
- రిమోట్ వర్క్‌కు దాదాపు ముగింపు
- ఉద్యోగుల్లో 1% మందికే రిమోట్ వర్క్
- ఉబర్ ఉద్యోగుల సంఖ్య 30 వేలకు పరిమితం




# మళ్లీ దద్దరిల్లుతోన్న పశ్చిమాసియా..


# దిగొస్తున్న బంగారం, వెండి ధరలు




పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. దాంతో మార్కెట్లకు చమురు సెగ తగులుతోంది. ఒకవైపు ముడిచమురు ధరలు పెరుగుతుంటే.. లోహాలకు మాత్రం డిమాండ్ తగ్గుతోంది. దీంతో బంగారం, వెండి ధరలు దిగొస్తున్నాయి .

హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల మేలిమి బంగారం రూ.1.55 లక్షలు పలుకుతోంది. నిన్న ఆ ధర రూ.1.57 లక్షలుగా ఉంది. దీని ధర రూ.రెండు వేల వరకు దిగొచ్చింది. మరోవైపు, కేజీ వెండి రూ.2,37,486 నుంచి రూ. 2,34,478కు పడిపోయింది. ఒక కేజీకి రూ.మూడువేల మేర ధర తగ్గింది. గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,143గా ఉంది. వెండి ఫ్యూచర్స్ కేజీకి రూ.2,32,625గా ట్రేడవుతోంది. స్పాట్ గోల్డ్ 4307డాలర్లుగా ఉండగా.. స్పాట్ సిల్వర్ 63.79 డాలర్లు పలుకుతోంది.

మామూలుగా పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో బంగారం (+శీశ్రీ‌ు) ధర పెరుగుతుంటుంది. అలాగే పెట్టుబడికి సాధనం. మార్కెట్లు అస్థిరతలకు గురైన సమయంలో మదుపర్లు పుత్తడిలో పెట్టుబడులనే సురక్షితమని భావిస్తుంటారు. కానీ పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో.. బంగారం, వెండి ధరల విషయంలో రివర్స్ ట్రెండ్ కనిపిస్తోంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగా మారుతుంటాయి.



## 'రంభ ఊర్వశి మేనక'.. హాయిగా నవ్వుకునే చిత్రం: అల్లరి నరేశ్

నటుడు అల్లరి నరేశ్ మళ్లీ తన కామెడీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆయన నటించిన తాజా కామెడీ ఎంటర్‌టైనర్ 'రంభ ఊర్వశి మేనక' . చంద్ర మోహన్ చింతాడ తెరకెక్కించారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా అల్లరి నరేశ్ ఈ చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు."ప్రేక్షకులు నా నుంచి 'కితకితలు', 'బెందు అప్పారావు' లాంటి సినిమాలు మిస్ అవుతున్నారు. అలాంటి కథ గురించి చూస్తున్నప్పుడు చంద్ర మోహన్ నాకీ కథ చెప్పారు. చాలా నచ్చింది. మీ అందరికీ ఇదొక కొత్త అనుభూతినిస్తుంది. మా నాన్నగారి స్టైల్‌లో ఈ సినిమాను చేశాం. ప్రేక్షకులు కచ్చితంగా హ్యాపీగా నవ్వుకుంటారు.'సుడిగాడు 2' చేయాలనుంది. కానీ, ఇప్పుడు కాపీరైట్ సమస్యలు ఎక్కువయ్యాయి. సినిమా రిలీజ్ టైమ్‌లో ఎవరు అభ్యంతరం చెబుతారో తెలియదు. అందుకే ఆలోచిస్తున్నా. యువ దర్శకుల్లో రితేశ్ రానా, తరుణ్ భాస్కర్ మేకింగ్ స్టైల్ నాకు బాగా ఇష్టం. మంచి కథలు వస్తే మల్టీస్టారర్ సినిమాలు చేయడానికి ఎప్పుడూ సిద్ధమే" అని అల్లరి నరేశ్ అన్నారు. ప్రస్తుతానికి దర్శకత్వం వైపు వెళ్లే ఆలోచన లేదని, నటనపైనే పూర్తి దృష్టి పెట్టానని స్పష్టం చేశారు. ఇకపై తన కెరీర్‌లో రెండు కామెడీ చిత్రాలు, ఒక సీరియస్ సినిమా ఉండేలా బ్యాలెన్స్ చేసుకుంటానని తెలిపారు. కాగా, ఆయన తదుపరి చిత్రాలు 'ఆల్కహాల్' విడుదలకు సిద్ధంగా ఉండగా, 'కనకదుర్గ' షూటింగ్ దశలో ఉంది.

## నటనలోనూ ఉపయోగపడింది నా డాక్టర్ చదువు: శ్రీలీల

తన వైద్యవిద్య అనుభవాలు ఒక నటిగా తనను ఎంతగానో ప్రభావితం చేశాయని అంటోంది యువ కథానాయిక శ్రీలీల. ఈమె నటిగానే కాకుండా.. వైద్యురాలిగా కూడా అందరికీ సుపరిచితమే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీలీలకు.. వైద్యవిద్య అనుభవం సినిమా రంగంలో ఏమైనా ఉపయోగపడిందా? అనే ప్రశ్న ఎదురైంది.దీనికి సమాధానంగా.. "నూటికి నూరు శాతం వైద్య విద్య నా నటనకు ఉపయోగపడింది. నటీనటులు ప్రపంచంలోని ప్రతి విషయం గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇతరుల పట్ల సున్నితంగా స్పందించే గుణం కూడా ఉండాలి. నా మెడికల్ కోర్సులో భాగంగా ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఎన్నో నిజ జీవిత కథలను, ప్రజల భావోద్వేగ ప్రయాణాలను చాలా దగ్గరగా చూశాను. అక్కడ మీకు జీవితం, మరణం రెండూ కనిపిస్తాయి.ఆసుపత్రి బిల్లులు చెల్లించడానికి ఆర్థిక ఇబ్బందులు పడే మనుషులను చూస్తారు. ఇలాంటివి ఎన్నో కథలు ఉంటాయి. అసలు సినిమా అంటే ఏంటి? అది కూడా ఒక కథే కదా! చిత్రపరిశ్రమ ఒక రంగుల ప్రపంచం. ఇక్కడ డ్యాన్సులు, అద్భుతమైన కాస్ట్యూమ్స్ ఉంటాయి. మరోవైపు తెల్లకోటు వేసుకొని జీవితం, మరణాన్ని చూడటం పూర్తి భిన్నమైన అనుభవం. ఈ అనుభవాలే నన్ను నటిగా మరింత పరిణతి చెందేలా తీర్చిదిద్దాయ"ని చెప్పుకొచ్చింది శ్రీలీల.




## పవన్ కల్యాణ్‌కు మోదీ బర్త్‌డే విషెస్..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్ ఎంతో ప్రజాదరణ పొందిన నాయకుడని ఎక్స్‌వేదికగా మోదీ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అందిస్తోన్న సుపరిపాలనను పవన్ ముందుండి నడిపిస్తున్నారని ప్రశంసించారు. సమాజ సేవలో నిరంతరం కొనసాగాలని.. ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ప్రధాని ఆకాంక్షించారు. ఈ పోస్ట్‌కు పవన్ స్పందిస్తూ మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని చూపిన అభిమానం, అందిస్తోన్న ప్రోత్సాహం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత నిబద్ధతతో సేవ చేసేందుకు తనలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందన్నారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు అనుగుణంగా 'వికసిత్ భారత్' నిర్మాణం కోసం ప్రధాని మోదీ నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన నాయకత్వం దేశానికే స్ఫూర్తిదాయకమని పవన్ పేర్కొన్నారు. మోదీ మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**పవన్ చర్యలతో ఉత్తమ ఫలితాలు: చంద్రబాబు**



పవన్‌కు విషెస్ చెబుతూ ఏపీ సీఎం చంద్రబాబు పోస్ట్ పెట్టారు. "మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ప్రజల కోసం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, వాటి అమలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయి. మార్పును ఆవిష్కరిస్తున్నాయి. రాష్ట్ర పునర్నిర్మాణం విషయంలో ప్రజలకు కూటమి ఇచ్చిన మాటను నిజం చేసేలా అనునిత్యం పనిచేస్తోన్న పవన్ కల్యాణ్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని కోరుకుంటున్నా" – ఏపీ సీఎం చంద్రబాబు

**నాకు దేవుడిచ్చిన అన్నయ్య పవన్: లోకేశ్**

తనకు దేవుడిచ్చిన అన్నయ్య పవన్ కల్యాణ్ అంటూ మంత్రి నారా లోకేశ్ పోస్ట్ పెట్టారు. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు. సినీ అభిమానులకు పవర్ స్టార్, జనసైనికులకు సేనాని, నాకు దేవుడిచ్చిన అన్నయ్య పవనన్న ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. తెలుగు రాష్ట్రాల్లో పండగను తలపించేలా పవనన్న జన్మదిన వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులకు అభినందనలు" – లోకేశ్

## 'ప్రేమలు' సినిమాతోనే బంధం బలపడింది!




"తెలుగు ప్రేక్షకులతోనూ, హైదరాబాద్‌తోనూ నా బంధం బలపడింది 'ప్రేమలు' సినిమా కారణంగానే! అలాంటి మరో అందమైన చిత్రమే 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'. తప్పకుండా తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుంది" అన్నారు ప్రముఖ కథానాయకుడు ఫహాద్ ఫాజిల్. ఆయన మలయాళంలో దిలీశ్ పోతన్, శ్యామ్ పుష్కరణ్‌తో కలిసి నిర్మించిన చిత్రమే 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'. గిరీశ్.ఎ.డి దర్శకుడు. 'ప్రేమలు' తర్వాత ఆ దర్శకనిర్మాతలంతా కలిసి రూపొందించిన చిత్రమిది. నివిన్ పౌలీ, మమితా బైజు జంటగా నటించారు. మలయాళంలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న ఈ చిత్రం తెలుగులో ఈ నెల 4న మైత్రీ మూవీ సంస్థ నుంచి ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు.దర్శకుడు మాట్లాడుతూ "తెలుగు ప్రేక్షకులంటే నాకెంతో గౌరవం. మా 'ప్రేమలు' సినిమాని గొప్పగా ఆదరించారు. అదే తరహాలోనే అందరికీ నచ్చే అందమైన సినిమా ఇది" అన్నారు. కథానాయకుడు నివిన్ పౌలి మాట్లాడుతూ "తెలుగులో విడుదలవుతున్న నా తొలి సినిమా ఇది. మలయాళంలో గొప్పగా ఆదరణ పొందుతోంది. హాస్యంతో మంచి అనుభూతిని పంచే ఒక రొమాంటిక్ కథ ఇది. అందరికీ నచ్చేసే ఒక సింపుల్ సినిమా ఇది" అన్నారు.ఫహాద్' ఫాజిల్ మాట్లాడుతూ "ఈమధ్య హైదరాబాద్‌కి తరచూ వస్తున్నా. ఇది నాకు మరో ఇల్లు అయిపోయింది. మంచి స్నేహితులు ఉన్నారు. 'ప్రేమలు' తర్వాత మరో బలమైన సినిమాతో రావాలని నిర్ణయించుకున్నాం. ఇది చాలా ప్రత్యేకమైన సినిమా. తెలుగులో కచ్చితంగా విడుదల చేయాలనుకున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్‌తోపాటు పంపిణీదారుడు శశిధర్ రెడ్డి, చిత్రబృందం పాల్గొంది.

## 'సర్దార్ 2' హంగామా




కార్తి కథానాయకుడిగా... పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'సర్దార్ 2' ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకొస్తోంది. గూఢచర్యం నేపథ్యంలో యాక్షన్ ప్రధానంగా తీర్చిదిద్దిన 'సర్దార్'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమిది. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ కథానాయికలు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. గతంలో జరిగిన సంఘటనలకు, వర్తమాన విషయాల్ని జోడిస్తూ ఈ కథని తీర్చిదిద్దారు దర్శకుడు. మురుగన్ స్వామికి పరమ భక్తుడైన సర్దార్‌ని జపాన్‌లో జరిగే ఓ రహస్య ఆపరేషన్ కోసం ఎంపిక చేస్తారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు ఎలాంటివన్నది ఇందులో కీలకం. కార్తి మరోసారి రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకోనున్నారు. తండ్రీ కొడుకుల పాత్రల్లో కార్తి లుక్స్, హావభావాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఎస్.జె.సూర్య, అచ్యుత్‌కుమార్, యోగిబాబు తదితరులు నటించారు.

# పొట్టలో మెదడు



జీర్ణకోశ వ్యవస్థలో పేగులు (గట్) ఒక భాగమే కావచ్చు. కానీ వీటి పరిమితి అంతటితోనే ఆగిపోదు. 'రెండో మెదడు'గానూ వ్యవహరిస్తుంటాయి. అలాగని మెదడు మాదిరిగా ఆలోచన, వివేచన, కార్యకారణ విచక్షణ వంటి పనులు చేస్తుందని కాదు. నాడులు, నాడీ సమాచార వాహకాలు, హార్మోన్లు, కోట్లాది సూక్ష్మక్రిములు, రోగనిరోధక సంకేతాల ద్వారా నిరంతరం మెదడుతో అనుసంధాన మవుతాయి. ఆ మాటకొస్తే కొన్ని విషయాల్లో మెదడునూ నియంత్రిస్తుంటాయి. అందుకే పేగు-మెదడు చక్రం (గట్ బ్రెయిన్ యాక్సిస్) మీద ఆసక్తి పెరుగుతోంది. ఇది జీర్ణక్రియ, మానసిక స్థితి, ఒత్తిడి, నిద్ర, తిండి మీద యావ దగ్గరి నుంచి మొత్తంగా ఆరోగ్యం వరకూ అన్నింటితోనూ ముడిపడి ఉంటుండటం గమనార్హం.

మన శరీరానికి మెదడే నియంత్రణ కేంద్రమని భావిస్తూ వస్తున్నాం. దీనిలోని రసాయనాల చర్యలతోనే అన్ని భాగాలకు సంకేతాలు అందుతాయని అనుకుంటున్నాం. కానీ ఇప్పుడీ పరిస్థితి మారుతోంది. భావోద్వేగాలు, విషయగ్రహణ, రోగనిరోధకత వంటివన్నీ పేగుల్లో మొదలవుతున్నాయనే భావన పెరుగుతోంది. మనం భయం, ఆందోళనలకు గురైనప్పుడు కడుపులో గుబులు రేగటం, విరేచనం కావటం తెలిసిందే. కుంగుబాటు, దిగులుకు లోనైనప్పుడు మలబద్ధకం తలెత్తటం చూస్తూనే ఉంటాం. పొట్టలో ఎలాంటి ఇన్‌ఫెక్షన్లు లేకపోయినా, పేగుల్లో లోపాలు లేకపోయినా ఇలాంటి అనుభూతి చెందటం మామూలే. దీనికి మూలం పేగు, మెదడు మధ్య నిరంతరం సాగే సమాచార ప్రసారమే. ఇది రెండు వైపులా జరిగే ప్రక్రియ. ఒకటి ప్రభావితమైతే రెండోదీ ప్రతిస్పందిస్తుంటుంది. ఇందులో పేగుల్లోని విశిష్ట నాడీ వ్యవస్థతో పాటు సూక్ష్మక్రిముల సమూహం (మైక్రోబియం) కీలక పాత్ర పోషిస్తుంటాయి.

**తొలి మెదడు పేగే!**

ఇప్పుడు పేగును రెండో మెదడుగా భావిస్తున్నారు గానీ నిజానికి తొలి మెదడు ఇదేనని చెప్పుకోవచ్చు. పరిణామ క్రమాన్ని పరిశీలిస్తే- జీవుల్లో మెదడు, వెన్నుపాము కన్నా ముందే పేగులు రూపుదిద్దుకున్నాయని తెలుస్తుంది. ఒకప్పుడు జంతువుల్లో చిన్న మెదడు మాత్రమే ఉండేది. నెమ్మదిగా పూర్తిస్థాయిలో వృద్ధి చెందింది. అయినా ఇప్పటికీ మెదడును పేగులు శాసిస్తుండటం గమనార్హం. పేగుల్లోని బ్యాక్టీరియా, వీటి నుంచి పుట్టుకొచ్చే పదార్థాలు దీన్ని ఆజమాయిషీ చేస్తుంటాయి.

**సూక్ష్మక్రిముల మాయ**

పేగుల్లో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వంటి బోలెడన్ని సూక్ష్మక్రిములు (మైక్రోబయోమ్) నివసిస్తుంటాయి. ఇవి పేగుల్లోని కణాలకు సంకేతాలు ఇవ్వటం ద్వారా చాలారకాల రసాయనాలను విడుదలయ్యేలా చేస్తుంటాయి. అన్నింటికన్నా ముఖ్యమైనవి సెరొటోనిన్, డోపమిన్ అనే నాడీ సమాచార వాహకాలు. శరీరంలోని సెరొటోనిన్‌లో సుమారు 95% పేగుల్లోనే ఉత్పత్తి అవుతుంది. మెదడుకు ఆవల డోపమిన్ ఉత్పత్తిలోనూ పేగుల పాత్రే అధికం. సెరొటోనిన్ ఆనందం, ఉల్లాసం కలిగిస్తుంది. ఇది తగ్గితే విచారం, ఆందోళన తలెత్తుతాయి. డోపమిన్ ఉత్సాహ హార్మోన్. ఆహ్లాద ప్రవర్తన, తృప్తిని కలిగిస్తుంది. కాకపోతే ఒక తిరకాసుంది. మరీ ఎక్కువైతే ఉద్రిక్త స్వభావం, అసాధారణ ప్రవర్తన, వ్యసనాలకు దారితీస్తుంది. అందువల్ల ఇవి సమతులంగా ఉండటం చాలా కీలకం. ఇక్కడే పేగు బ్యాక్టీరియా కీలక పాత్ర పోషిస్తుంది. వీటి ప్రేరణతో పుట్టుకొచ్చే సెరొటోనిన్, డోపమిన్ నేరుగా మెదడులోకి చేరుకోవు గానీ వేగస్ నాడి, రోగనిరోధక మార్గాలు, సూక్ష్మక్రిముల పదార్థాల ద్వారా మెదడుకు సంకేతాలు పంపటం ద్వారా పెద్ద ప్రభావమే చూపుతాయి. కుంగుబాటు, కోపం, నేరాలకు పాల్పడేవారు, ఆటిజమ్ గలవారిలో పేగు బ్యాక్టీరియా భిన్నంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**అధిక బరువు తగ్గేలా..**

మధుమేహానికి ఉద్దేశించిన జీఎల్‌పీ-1 రిసెప్టర్ ఎగొనిస్ట్ మందులతో బరువూ తగ్గుతుండటంతో ఊబకాయ చికిత్సకూ వాడుకుంటున్నారు. ఇవి శరీరంలో సహజంగా ఉత్పత్తయ్యే జీఎల్‌పీ-1 హార్మోన్‌నే అనుకరిస్తాయి. ఇది ప్రధానంగా పేగుల నుంచే విడుదలవుతుంది. ఆకలిని తగ్గించటం, జీర్ణక్రియ నెమ్మదిగా సాగేలా చేయటం దీని పని. తిండి మీద యావ తగ్గటమూ పేగు సంకేతాలతో ముడిపడి ఉంటోంది. ఆకలిని పుట్టించే ఘ్రెలిన్ హార్మోన్ జీర్ణాశయం, చిన్నపేగుల్లోనే పెద్దమొత్తంలో ఉత్పత్తి అవుతుంది. ఇది రక్తం ద్వారా మెదడుకు చేరుకొని, ఆహారం తినేలా పురికొల్పుతుంది. దీనికి వ్యతిరేకంగా పనిచేసేది లెప్టిన్ హార్మోన్. కడుపు నిండిందని, ఇక తినటం ఆపేయ్యాలని సంకేతాలివ్వటం దీని ప్రత్యేకత. ఇది ప్రధానంగా కొవ్వు కణాల నుంచి ఉత్పత్తి అయినప్పటికీ కొంత జీర్ణాశయం నుంచీ విడుదలవుతుంది. ఘ్రెలిన్ ఎక్కువై, లెప్టిన్ తక్కువైతే తిండి మీద యావ పెరుగుతుంది. ఫలితంగా ఎక్కువెక్కువ తినటానికి, అధిక బరువుకు దారితీస్తుంది. ఈ రెండు హార్మోన్లనూ పేగు బ్యాక్టీరియా నుంచి పుట్టుకొచ్చే షార్ట్ చెయిన్ కొవ్వు ఆమ్లాలే నియంత్రిస్తుండటం గమనార్హం. అంటే బరువు తగ్గే ప్రక్రియ ముందు పేగుల్లోనే మొదలవుతుందన్నమాట.

**రోగనిరోధకశక్తికి ఊతం**

పేగుల్లో ప్రత్యేక యాంటీబాడీలుంటాయి. వీటికి బ్యాక్టీరియా శిక్షణ ఇస్తుంది. దీని మూలంగానే అవి ప్రేరేపితం కావటం, చురుకుగా ఉండటం సాధ్యమవుతుంది. ప్రయోగాల కోసం సృష్టించే సూక్ష్మక్రిములు లేని ఎలుకలు బయటి వాతావరణంలో బతకలేవు. దీనికి కారణం పేగుల్లో ఎలాంటి బ్యాక్టీరియా లేకపోవటమే. నిజానికి మనం పుట్టినప్పటి నుంచే పేగుల్లోని బ్యాక్టీరియా సాయంతో రోగనిరోధక వ్యవస్థ తర్ఫీదు పొందుతుంది. ఇన్‌ఫెక్షన్లతో పోరాడటం నేర్చుకుంటుంది. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మన పిల్లలు ఇన్‌ఫెక్షన్లను బాగా ఎదుర్కోవటానికి రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండటమే కారణం. ఇందుకు పేగుల్లోని బ్యాక్టీరియా వైవిధ్యమే తోడ్పడుతోంది.

**జీవనశైలితో కాపాడుకోవచ్చు**

పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధికి పీచు పదార్థం తోడ్పడుతుంది. కాబట్టి పండ్లు, కూరగాయలు, గింజపప్పులు, చిరుధాన్యాలు, విత్తనాలు, చిక్కుళ్లతో కూడిన సమతులాహారం తినటం మంచిది. మనం ఆహారం ద్వారా తీసుకున్న చక్కెరలను చాలావరకూ చిన్న పేగులే శోషించుకుంటాయి. కానీ పీచు అంత త్వరగా జీర్ణం కాదు. పెద్దపేగులోకి చేరుకొని, అక్కడి మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా మారుతుంది. తగినంత పీచు అందుబాటులో లేకపోతే మంచి బ్యాక్టీరియా చనిపోయి, చెడు బ్యాక్టీరియా వృద్ధి చెందటం మొదలెడుతుంది. కాకపోతే మితం పాటించాలి. సజీవ బ్యాక్టీరియాతో కూడిన పెరుగు, మజ్జిగ కూడా మేలు చేస్తాయి. పులిసిన పిండితో చేసే ఇడ్లీ, దోసె వంటివీ మంచివే. అయితే మాంసం, మిఠాయిలు, వేపుళ్లు, చిప్స్ వంటి జంక్‌ఫుడ్, వేరుశనగలు, పాల వంటివి మేలిరకం బ్యాక్టీరియాకు అంత మంచివి కావు.

కొందరు మంచి బ్యాక్టీరియా కోసం ప్రొబయాటిక్ మాత్రలు వేసుకుంటుంటారు. వీటితో అంత ఉపయోగం ఉండదు. మాత్రల్లో ఒక్క బ్యాక్టీరియా మాత్రమే ఉంటుంది. విరేచనాలు పట్టుకున్నప్పుడో, యాంటీబయాటిక్ మాత్రలు వాడిన తర్వాతో కొద్దిరోజుల పాటు వేసుకోవచ్చు. రెండు వారాల కన్నా మించి వాడకూడదు.

నీరు రోజుకు 3 లీటర్ల వరకు తాగాలి. లేకపోతే బ్యాక్టీరియాలో నీటిశాతం తగ్గి, ఇబ్బందికరంగా పరిణమిస్తుంది. పీచు పదార్థం తీసుకునేటప్పుడు ఇది మరింత ముఖ్యం. పీచు మోతాదును గణనీయంగా పెంచి, తగినంత నీరు తాగకపోతే కడుపుబ్బరం, కడుపునొప్పి వంటి సమస్యలకు దారితీస్తుంది.

తగినంత శారీరక శ్రమ చేయాలి. ఇది రక్త ప్రసరణ పెంచటం, జీర్ణకోశ కండరాలను బలోపేతం చేయటం, జీవక్రియలను మెరుగుపరచటం ద్వారా పేగుల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీంతో మంచి బ్యాక్టీరియా కూడా వృద్ధి చెందుతుంది.

రాత్రిపూట మెలకువగా ఉంటే పేగుల్లోని సూక్ష్మక్రిములు చిరాకు పడతాయి. దీంతో నిద్ర పట్టటానికి తోడ్పడే సెరొటోనిన్, మెలటోనిన్, గాబా వంటి రసాయనాల ఉత్పత్తి అస్తవ్యస్తమవుతుంది. ఇది నిద్రలేమిని మరింత తీవ్రం చేస్తుంది. కాబట్టి రాత్రిపూట 7-9 గంటలు నిద్రించటం మంచిది.

పొగ, మద్యం జోలికి అసలే వెళ్లొద్దు. ఇవి మంచి బ్యాక్టీరియాను తగ్గిస్తాయి. హానికారక సూక్ష్మక్రిములు ఎక్కువయ్యేలా చేస్తాయి. పేగుల లోపలి గోడ కూడా దెబ్బతింటుంది. దీంతో కణాల మధ్య ఖాళీ ఏర్పడి (లీకీ గట్) యాంటీజెన్స్, బ్యాక్టీరియా కణాలు లోపలికి వెళ్తాయి. ఆయా భాగాల్లో రోగనిరోధక కణాలను ప్రేరేపించి, రకరకాల సమస్యలకు దారితీస్తాయి.

**నాడీ వ్యవస్థ ప్రత్యేకం**

పేగుల్లో ప్రత్యేకమైన నాడీ వ్యవస్థ కొలువై ఉంటుంది. దీన్నే ఎంటరిక్ నర్వస్ సిస్టమ్ (ఈఎన్ఎస్) అని పిలుచుకుంటారు. అన్నవాహిక నుంచి మలాశయం వరకూ విస్తరించే దీనిలో 10 కోట్లకు పైగా నాడీకణాలు ఉంటాయి! మెదడు నుంచి జీర్ణకోశానికి వెళ్లే నాడులు.. ముఖ్యంగా వేగస్ నాడి నుంచి వీటికి నిరంతరం సంకేతాలు అందుతుంటాయి. ఆహారం మింగుడు పడటం, తిన్న ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైమ్‌ల విడుదల, పోషకాలను గ్రహించుకునేలా, వ్యర్థాలను విసర్జించేలా చేయటానికి తోడ్పడే రక్త ప్రసరణ నియంత్రణ వంటివన్నీ దీని చలవే. అంతేకాదు.. పేగుపూత (ఐబీఎస్), మలబద్ధకం, విరేచనాలు, కడుపుబ్బరం, కడుపునొప్పితో బాధపడేవారిలో భావోద్వేగాల మీదా గణనీయమైన ప్రభావం చూపుతుంది. ఇలాంటి సమస్యలకు కుంగుబాటు, ఆందోళన కారణమవుతున్నాయని ఇప్పటివరకూ భావిస్తున్నారు. కానీ పేగుల నుంచి మెదడుకు అందే సంకేతాలు మానసిక స్థితి మారటాన్ని ప్రేరేపిస్తున్నట్టు అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**మానసిక ఒత్తిడి కేంద్రం**

పేగు-మెదడు బంధంలో మానసిక ఒత్తిడి కీలక పాత్ర పోషిస్తుంది. ఇవి పరస్పరం ప్రభావం చూపుతాయి. మానసిక ఒత్తిడితో మెదడు నుంచి అందే కొన్ని సంకేతాలు పేగుల పనితీరును మార్చేయొచ్చు. దీంతో పేగు బ్యాక్టీరియా కూడా మారుతుంది. దీర్ఘకాల ఒత్తిడితో ఇబ్బంది పడేవారిలో పేగు బ్యాక్టీరియా భిన్నంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. ఫలితంగా కడుపుబ్బరం, ఛాతీ మంట, కడుపునొప్పి, విరేచనాల వంటి సమస్యలు తలెత్తొచ్చు. అలాగే పేగులు అస్తవ్యస్తమైతే చెడు వాయువులు పుట్టుకొచ్చి, మానసిక ఒత్తిడికీ దారితీయొచ్చు. ఇలా ఒకదాంతో మరొకటి ప్రభావితం కావటం వల్ల చివరికిదో విష వలయంలా తయారవుతుంది.

# ఫ్రిజ్ రహిత టీకా!



టీకాలు ఎంత అమూల్యమో చెప్పనక్కర్లేదు. కానీ ఏటా సుమారు సగం టీకాలు వ్యర్థంగా మిగిలిపోతుంటాయి. దీనికి ప్రధాన కారణం అతి వేడి లేదా అతి చల్లటి వాతావరణంలో ఉంచటం వల్ల చెడిపోవటమే. ఇకపై ఈ పరిస్థితి మారనుంది. తొలిసారిగా రిఫ్రిజరేటర్ అవసరం లేని టీకాల ప్రయోగ పరీక్ష బ్రిటన్‌లో విజయవంతమైంది. ఇందులో ద్రవ టెటనస్-డిఫ్తీరియా టీకాను 'ఫ్రిజ్ రహితంగా' పొడి రూపంలోకి మార్చి ఉపయోగించారు. ఏడాది వరకూ గది ఉష్ణోగ్రత వద్ద భద్రంగా ఉండటం దీని ప్రత్యేకత. టీకా ఇవ్వటానికి ముందు నీటితో కలిపి, సూది మందుగా మార్చుకోవచ్చు.

టీకాల తయారీ, నిల్వ, రవాణా దగ్గరి నుంచి వాటిని ఇచ్చేంత వరకూ కచ్చితంగా నిర్ణీత ఉష్ణోగ్రతలో భద్రపరచాల్సి (కోల్డ్ చెయిన్) ఉంటుంది. అయితే విద్యుత్, ఫ్రిజ్ సదుపాయాలు లేని పేద దేశాల్లో, యుద్ధ ప్రాంతాల్లో దీన్ని పాటించటం కష్టం. ఇలాంటి సవాలును అధిగమించటానికే బ్రిటన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ అండ్ కేర్ రిసెర్చ్ (ఎన్ఐహెచ్ఆర్) పరిశోధకులు కొత్త ఫ్రిజ్ రహిత పరిజ్ఞానం మీద దృష్టి సారించారు. కరవు సమయంలో ఎండిపోయి, చినుకు పడగానే చిగురించే మొక్కల స్ఫూర్తితో దీన్ని రూపొందించటం విశేషం. ఇలాంటి మొక్కలు ట్రెహలోజ్ అనే చక్కెరను పెద్దమొత్తంలో ఉత్పత్తి చేసుకుంటాయి. ఈ చక్కెర కరవులో మొక్కల కణాలు స్థిరంగా ఉండేలా చేస్తుంది. పొడి టెటనస్-డిఫ్తీరియా టీకాలోని అంశాలు భద్రంగా ఉండటానికి వాడుకున్నది ట్రెహలోజ్‌నే. ఇది సంప్రదాయ టీకాలతో సమానంగా రోగనిరోధక ప్రతిస్పందనను కలగజేస్తోందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ పరిజ్ఞానంతో కోల్డ్ చెయిన్ మీద ఆధారపడటం, టీకాలు చెడిపోవటం తప్పుతాయని.. ఎక్కువమందికి అందుబాటులోకి వస్తాయని వివరిస్తున్నారు.

# గాయమైనప్పుడల్లా టీటీ తీసుకోవాలా?



మనదగ్గర చాలా ఎక్కువగా తీసుకునే.. ఆ మాటకొస్తే ఎక్కువగా దుర్వినియోగ మయ్యేది టెటనస్ టాక్సయిడ్ (టీటీ) టీకానే. దెబ్బ తగలగానే చాలామంది ముందు దీన్నే తీసుకుంటుంటారు. నిజానికి ఒకసారి టీటీ తీసుకుంటే పదేళ్ల వరకూ మళ్లీ దీని అవసరముండదు. అంటే పదేళ్లకోసారి బూస్టర్ టీకా చాలన్నమాట. గాయాలైన ప్రతిసారీ తీసుకోవాల్సిన పనిలేదు. ఒకవేళ గాయం మరీ లోతుగా ఉండి, దుమ్ము ధూళితో కొట్టుకుంటే మాత్రం.. టీటీ తీసుకొని ఐదేళ్లు దాటినట్టయితే ఒక బూస్టర్ మోతాదు తీసుకోవాలి. ఐదేళ్ల లోపైతే మళ్లీ అవసరం లేదు. మనదగ్గర చాలాకాలంగా తల్లి కడుపులో ఉన్నప్పటి నుంచే ధనుర్వాత నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. గర్భిణులకు టీటీ ఇచ్చేది దీని కోసమే. దీంతో తల్లి నుంచి శిశువుకూ రక్షణ లభిస్తుంది. పుట్టిన తర్వాత సార్వత్రిక టీకా కార్యక్రమంలో భాగంగా ఇచ్చే డీపీటీలోనూ ధనుర్వాతం రాకుండా కాపాడే టెటనస్ టాక్సయిడ్ ఉంటుంది.

కాబట్టి చిన్నప్పటి టీకా కార్యక్రమం పూర్తయ్యాక పదేళ్లకు ఒకసారి టీటీ తీసుకుంటే సరిపోతుంది. దీంతో పుట్టుకొచ్చిన యాంటీబాడీలు ఒంట్లో ఉంటాయి కాబట్టి గాయమైన ప్రతిసారీ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఒకవేళ టీటీ తీసుకొని పదేళ్లు దాటితే వీలైనంత త్వరగా తీసుకోవాలి. ఇంతకు ముందెన్నడూ టీటీ తీసుకోకపోయినా, ఎప్పుడు తీసుకున్నామో తెలియకపోయినా మూడు మోతాదులు తీసుకోవాల్సి ఉంటుంది. తొలి మోతాదు తీసుకున్న నెలకు రెండోది, ఆర్నెల్ల నుంచి ఏడాది లోపు మూడోది తీసుకుంటే పూర్తి రక్షణ లభిస్తుంది. ఒక్క టీకా తీసుకుంటే చాలు, ఇంకేం చేయాల్సిన పనిలేదని అనుకోవద్దు. గాయం ఇన్‌ఫెక్షన్‌గా మారకుండా, చీము పట్టకుండా చూసుకోవటమూ ముఖ్యమే. ఇన్‌ఫెక్షన్ మూలంగానే ధనుర్వాత కారక క్లోస్ట్రిడియం టెటనీ బ్యాక్టీరియా ఒంట్లోకి ప్రవేశించటానికి మార్గం సులువవుతుంది. టీటీ పనిచేయని సందర్భాల్లో ఇది ధనుర్వాతం బారినపడకుండా కాపాడుతుంది.

# చర్మానికి వాన 'తాకిడి'

**తేమతో చర్మం జిడ్డుగా మారొచ్చు**

**మొటిమలు ఉద్ధృతమయ్యే అవకాశం**

**జెల్ మాయిశ్చరైజర్లు వాడాలి**

**ఫంగల్ ఇన్‌ఫెక్షన్లకు జాగ్రత్త**

**దుస్తులు పూర్తిగా ఆరిన తర్వాతే ధరించాలి**

**లోదుస్తులు రోజూ మార్చాలి**

**దోమల నుంచి చర్మాన్ని కాపాడుకోవాలి**

**వర్షంలో తడిస్తే చర్మాన్ని శుభ్రంగా కడగాలి**

**తడి దుస్తులు వెంటనే మార్చాలి**

**చర్మాన్ని పొడిగా ఉంచుకోవాలి**

వర్షాకాలం ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగిస్తుండొచ్చు గానీ కొన్ని చర్మ సమస్యలనూ మోసుకొస్తుంది. తేమ పెరగటం, దుస్తులు తడవటం వంటివి మొటిమలు, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లకు అనువైన వాతావరణం కల్పిస్తుంది. వానాకాలంలో చిన్న చర్మ సమస్య కూడా త్వరగా ఉద్ధృతమవుతుంది. కాబట్టి చర్మాన్ని కాపాడుకోవటానికి శ్రద్ధ చూపాలి. తేలికైన సంరక్షణ పద్ధతులు, పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారానే దీన్ని సాధించే వీలుంది.

మన చర్మంలోని సెబేషియస్ గ్రంథుల నుంచి లేత పసుపు రంగులో ఉండే నూనె, జిగురు పదార్థం (సీబమ్) ఉత్పత్తి అవుతుంటుంది. ఇది కొవ్వులు, ఇతర సహజ రసాయనాలతో కలిసి పొరలా ఏర్పడి, చర్మాన్ని సంరక్షిస్తుంది. అయితే వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఇది మరింతగా ఉత్పత్తి అవుతుంది. దీంతో చర్మం జిడ్డుగా అవుతుంది. మొటిమలూ ఉద్ధృతం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో తేలికైన, జెల్ మాయిశ్చరైజర్లు వాడుకోవటం మంచిది. ఇవి చర్మం మరింత జిడ్డుగా మారకుండా, చర్మ రంధ్రాలు మూసుకుపోకుండా చూస్తాయి.

మొటిమలు ఎక్కువైనట్టయితే రకరకాల పూత మందులతో ప్రయోగాలు చేయొద్దు. వీటిని మరీ ఎక్కువగా వాడితే తేమ వాతావరణంలో చర్మం ఇంకా చికాకు పెట్టొచ్చు. మొటిమలు మరీ ఎక్కువగా ఉన్నట్టయితే డాక్టర్‌ను సంప్రదించాలి.



ఒకవైపు ఎండ తక్కువగా కాయటం, మరోవైపు తేమ పెరగటం వల్ల వానాకాలంలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు జోరందుకుంటాయి. అందువల్ల దుస్తులను తరచూ ఉతకటం, అవి పూర్తిగా ఆరిపోయాకే ధరించటం, లోదుస్తులను రోజూ మార్చటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

వానాకాలంలో దోమల గురించి చెప్పేదేముంది. చీకటి పడ్డాక ఇబ్బడి ముబ్బడిగా దాడి చేస్తుంటాయి. కాళ్లు, చేతులు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించటం ద్వారా దోమల నుంచి, వీటి కాటుతో తలెత్తే దురద నుంచి రక్షించుకోవచ్చు.

బయటకు వెళ్లినప్పుడు వర్షంలో తడవటాన్ని తేలికగా తీసుకోవద్దు. ఇంటికి వచ్చాక తడిచిన భాగాలను శుభ్రంగా కడిగేసుకోవాలి. ముఖ్యంగా ఎండు గజ్జి వంటి సమస్యలుంటే ఇది తప్పనిసరి. తర్వాత పొడిగా తుడుచుకొని మాయిశ్చరైజర్ రాసుకోవాలి. తడి దుస్తులను ఎక్కువసేపు ఒంటి మీద ఉండకుండా చూసుకోవాలి.

# అదరగొట్టిన తిలక్ వర్మ.. దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు దూసుకెళ్లిన సౌత్ జోన్



**బెంగళూరు:** దులీప్ ట్రోఫీలో సౌత్ జోన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. నార్త్ జోన్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్లో సౌత్ జోన్.. 7 వికెట్‌ల తేడాతో విజయం సాధించింది.

### లక్ష్యం 181.. ఛేదన అద్భుతం

రెండో ఇన్నింగ్స్‌లో 256/7 స్కోర్‌తో బుధవారం ఆటను కొనసాగించిన నార్త్ జోన్.. 297 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఈ క్రమంలో 181 పరుగుల లక్ష్యాన్ని సౌత్ జోన్ 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

- ఓపెనర్లు రికీ భుయి 42 (53 బంతుల్లో), నారాయణ్ జగదీశన్ 43 (83 బంతుల్లో) శుభారంభం అందించారు.
- కెప్టెన్ తిలక్ వర్మ 51* (79 బంతుల్లో), రవిచంద్రన్ స్మరణ 32* (42 బంతుల్లో) మిగతా పని పూర్తి చేశారు.

### తిలక్ వర్మ డబుల్ ధమాకా

- తొలి ఇన్నింగ్స్‌లో నార్త్ జోన్ 195 పరుగులకు ఆలౌట్. సౌత్ జోన్ 312 పరుగులు చేసింది.
- తిలక్ వర్మ అజేయ శతకం 116* (250 బంతుల్లో, 9x4).
- ఈ రెండు ఇన్నింగ్స్‌లోనూ అద్భుతమైన ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.



సెప్టెంబరు 6 నుంచి చేపాక్ స్టేడియంలో దులీప్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ మొదలవుతుంది.

### ఫైనల్ ఫైట్

సౌత్ జోన్ VS ఈస్ట్ జోన్

ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్

| నార్త్ జోన్ | | | సౌత్ జోన్ | |
|---|---|---|---|---|
| 1st ఇన్నింగ్స్ | 2nd ఇన్నింగ్స్ | మొత్తం | 1st ఇన్నింగ్స్ | 2nd ఇన్నింగ్స్ |
| 195 | 297 | 492 | 312 | 181/3 (లక్ష్యం ఛేధించింది) |

సౌత్ జోన్ విజయం 7 వికెట్ల తేడాతో

## అందుకే కోహ్లీ-అనుష్క లండన్‌లో స్థిరపడ్డారు..!



భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ (ఖశీష్ట్రశ్రీఱ) తన కుటుంబంతో కలిసి కొన్నాళ్లుగా లండన్‌లో నివాసం ఉంటున్న సంగతి తెలిసిందే. టీమ్ఇండియా మ్యాచ్‌లు ఉన్నప్పుడు, ఐపీఎల్ సీజన్ సమయంలో మాత్రమే అతడు భారత్‌కు వస్తున్నాడు. దీంతో కోహ్లీ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్‌కు గురయ్యాడు. అయితే, విరాట్ భారత్‌ను వీడి లండన్‌లో నివసించడానికి గల కారణాన్ని బాలీవుడ్ నటి మాధురీ దీక్షిత్ భర్త డా.శ్రీరామ్ నేనే తాజాగా బయటపెట్టారు. లండన్‌కు వెళ్లడానికి ముందు అనుష్క శర్మతో జరిపిన ఆసక్తికర సంభాషణను డా.శ్రీరామ్ యూట్యూబర్ రణవీర్ అల్లాబాడియాతో జరిగిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. తమకున్న స్టార్‌డమ్ కారణంగా భారత్‌లో కోహ్లీ-అనుష్క సాధారణ జీవితాన్ని గడపలేకపోతున్నారని, అందుకే లండన్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారని తెలిపారు.

ఫీల్డింగ్ కోచ్ కోసం లింక్డ్ఇన్‌లో పాక్ పోస్టు.. సోషల్ మీడియాలో ట్రోలింగ్

పబ్లిక్ అటెన్షన్‌కు దూరంగా ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కోహ్లీ దంపతులు తమ పిల్లలు వామికా, అకాయ్‌లను మీడియా దృష్టికి దూరంగా ఉంచి సాధారణంగా పెంచాలనుకుంటున్నారని తెలిపారు. మరోవైపు, టెస్టులు, టీ20లకు గుడ్ బై చెప్పిన కోహ్లీ.. వన్డే మ్యాచ్‌లు, ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో భారత్‌కు వస్తున్నాడు. ఇక, 2018లో విడుదలైన 'జీరో' చిత్రం తర్వాత అనుష్క శర్మ నటనకు దాదాపు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత ఆమె 'చక్దా ఎక్స్‌ప్రెస్'లో నటించారు. ఇందులో అనుష్క మాజీ భారత క్రికెటర్ ఝులన్ గోస్వామి పాత్రను పోషించారు. అయితే, ఈ సినిమా ఇంకా విడుదల కాలేదు. ఆమె 2022లో తన నిర్మాణ సంస్థ 'క్లీన్ స్లేట్ ఫిల్మ్స్' బాధ్యతల నుంచి వైదొలిగి కుటుంబ బాధ్యతలు చూసుకుంటోంది.

## మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ ఆతిథ్యం.. మ్యాచ్‌లు ఎప్పుడంటే?



ఐసీసీ మొట్టమొదటిసారిగా నిర్వహించనున్న మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ (×జజ ఔశీఎవఅ'ం జష్ట్రఎజూఱశీఅం ుతీశీజూష్ట్రవ)కి భారత్ ఆతిథ్యమివ్వనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. మ్యాచ్‌లు క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా (ముంబయి), వడోదర అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. కటాఫ్ డేట్ అయిన జులై 6 నాటికి మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో తొలి ఆరు స్థానాల్లో ఉన్న జట్లు ఇందులో పోటీపడనున్నాయి. ఈ లెక్కన ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక టోర్నమెంట్‌కు అర్హత సాధించాయి. ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో కొనసాగుతున్న పాకిస్థాన్ ఈ టోర్నమెంట్‌కు దూరమైంది. టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి జట్టు మిగతా జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్-2లో నిలిచిన టీమ్‌లు ఫిబ్రవరి 28న జరిగే ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

ఫీల్డింగ్ కోచ్ కోసం లింక్డ్ఇన్‌లో పాక్ పోస్టు.. సోషల్ మీడియాలో ట్రోలింగ్

వాస్తవానికి, ఈ టోర్నీ శ్రీలంకలో జరగాల్సి ఉండగా.. శ్రీలంక క్రికెట్ బోర్డు పరిపాలన వ్యవహారాల్లో ఆ దేశ ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందన్న కారణంగా ఆతిథ్య హక్కులను కోల్పోయింది. టోర్నమెంట్ నిర్వహణకు బంగ్లాదేశ్, భారత్, దక్షిణాఫ్రికాలను ఆప్షన్లుగా పెట్టుకున్న ఐసీసీ చివరకు ప్రత్యామ్నాయ ఆతిథ్య దేశంగా భారత్‌ను సిఫార్సు చేసింది. ఈ నిర్ణయాన్ని సెప్టెంబర్ 2న ఐసీసీ బోర్డు ఆమోదించింది.



ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం



గురువారం సెప్టెంబర్ట్ 03, 2026
www.trinetnews.com

# కరుణాజలధి.. నిత్య సత్యమూర్తి

**రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా**

కాలం కరిగినా.. చెరగని కరుణామూర్తి గురు రాఘవేంద్రులు. దైవమే మనిషిగా అవతరించి, తన ఆదర్శ జీవనంతో మానవాళికి సన్మార్గ దర్శనం చేసిన మహనీయుడాయన. శతాబ్దాలు గడుస్తున్నా.. తరాలు మారుతున్నా, నిత్య సత్యమై, భక్తుల కొంగు బంగారమై వెలుగొందుతున్న దివ్య తేజం ఆ స్వామి.

రాఘవేంద్రులు ఏరి కోరి ఎంచుకుని సజీవంగా బృందావన ప్రవేశం చేసిన మంత్రాలయ మహాక్షేత్రం నుంచి వచ్చే 'శ్రీ గురు రాఘవేంద్రాయ నమః' అనే నామస్మరణ కోట్లాది భక్తులకు అమృతతుల్యమైంది. ఆ మహనీయుని జీవన గమనం ఆదర్శం. ఆయన ప్రబోధాలు మార్గదర్శకాలు.

**త్యాగమే ఊపిరిగా..**

జీవితం అనేది కేవలం భోగాల కోసం కాదు, పరమార్థం కోసమేనని నిరూపించిన మహనీయులు గురు రాఘవేంద్రులు. భువిపై భక్తి భావాలను, సత్ప్రవర్తనను పరిమళింపజేయడానికి భగవంతుడే మానవ రూపంలో నడిచొచ్చిన అద్భుతమది. అపార పాండిత్యం, కవితా వైభవం, సంగీత సాహిత్యాలపై మక్కువ ఉన్నప్పటికీ, ఆయన వాటిని లౌకిక కీర్తి కోసం వాడలేదు. లోక కల్యాణానికే తన సమస్త విద్యా సంపదను ధారపోశారు.

**భక్తి, కర్మల సమ్మేళనం**

రాఘవేంద్రుల ఆదర్శ జీవితం.. మానవాళికి నిస్వార్థ సేవ, సత్య మార్గ గమనం అనే మార్గదర్శనం చేస్తూ ఉంటుంది. ఎవరికీ హాని చేయకుండా, తోటివారి కష్టాలను తనవిగా భావించి స్పందించే తత్వమే అసలైన భక్తి అని ఆయన తన ఆచరణ ద్వారా నిరూపించారు. మంత్రాలయం కేవలం ఒక పుణ్యక్షేత్రం మాత్రమే కాదు, అది నిత్య చైతన్య కేంద్రం. అక్కడ బృందావనంలో కొలువుదీరిన స్వామి సజీవుడేనని, తనను నమ్మి వచ్చిన ఏ ఒక్క భక్తుణ్ణీ రిక్త హస్తాలతో (ఏమీ ఇవ్వకుండా ఖాళీ చేతులతో) పంపడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆకలితో వచ్చిన వారికి అన్నదానం చేయాలి, అజ్ఞానంతో ఉన్నవారికి జ్ఞాన భిక్ష పెట్టాలి, ఆపదలో ఉన్నవారికి అభయమివ్వాలి.. ఇదే ఆ స్వామి మానవాళికి చూపిన ఆదర్శమార్గం. ఆ మార్గాన్ని అనుసరించిన నాడు.. విశ్వశాంతి వర్ధిల్లుతుంది అన్నది ఆయనిచ్చే సందేశం.



**గృహస్థ ధర్మం త్యాగనిరతి**

వెంకటనాయకుడు గృహస్థాశ్రమంలో ఉన్నప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ అతిథి మర్యాదలు ఎన్నడూ ఆపలేదు. తన ఇంట ఉన్న కొద్దిపాటి ఆహారాన్ని కూడా ఆకలితో వచ్చిన వారికి పంచిపెట్టేవారు. ఒకసారి ఆయన ఇంట ఆహార పదార్థాలు లేనప్పుడు, భార్య సరస్వతీబాయి అతిథి కోసం అప్పు చేసి వంట చేశారు. ఆ అతిథి రూపంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుడే ప్రసన్నమైనట్టు అనుభూతిని పొందారు. ఇది వారి గృహస్థ ధర్మానికి నిదర్శనం. సంసారంలో ఉంటూనే ఆయన అనుసరించిన ధర్మబద్ధ జీవనం, కృషి,
లోక కల్యాణ కాంక్ష– అనే ఆదర్శాలను మనం అందిపుచ్చుకోవచ్చు.

**కరుణారస దివ్య ప్రవాహం**

భూమిపై భౌతికంగా సంచరించిన కాలం కంటే, మంత్రాలయంలో జీవసమాధి పొందిన తర్వాత రాఘవేంద్రులు చూపిన కరుణ అనంతమైంది. ఏడు వందల సంవత్సరాల సమీప భవిష్యత్తును కూడా దర్శించగల దివ్యదృష్టి ఆ స్వామిది. 'నేను భౌతిక రూపంలో లేకపోయినా.. నా బృందావనంలో నిరంతరం కొలువై ఉంటాను. నన్ను నమ్మినవారిని కంటికి రెప్పలా కాపాడుతాను' అన్న ఆయన అభయం నేటికీ భక్తులకు కొండంత బలాన్నిస్తుంది. కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం, పరులకు మేలు చేయడంలోనే నిజమైన ఆనందాన్ని వెతుక్కోవడం, సత్య, ధర్మ మార్గంలో అడుగులు వేయడం– ఇవే రాఘవేంద్రుల ఆరాధనలోని ప్రధానాంశాలు. భారతీయ ఆధ్యాత్మిక చరిత్రలో, ముఖ్యంగా ద్వైత సిద్ధాంత ప్రచారంలో రాఘవేంద్ర స్వామి స్థానం అత్యంత విశిష్టమైంది. ఆయన కేవలం మతాచార్యుడే కాదు.. మానవతావాదం, భక్తి, త్యాగం, నిస్వార్థసేవలకు నిలువెత్తు రూపం.

**విద్యార్థులకు ఆదర్శం**

రాఘవేంద్రస్వామిని పూర్వాశ్రమంలో వెంకటనాయకుడు పేరుతో పిలిచేవారు. ఆయన చిన్నతనంలోనే అద్భుత మేధాశక్తిని కలిగి ఉండేవారు. కుటుంబ పరిస్థితుల రీత్యా సంపాదన కోసం చిన్న ఉద్యోగం చేస్తూ.. తనకు లభించిన కొద్ది సమయంలోనే విశేష గ్రంథాలను దీక్షగా అధ్యయనం చేసేవారు. గురువు సుధీంద్ర తీర్థుల విషయంలో ఆయన చూపిన భక్తి, సేవానిరతి మనందరికీ ఆదర్శం.


**నిస్వార్థసేవ.. అహంకార నిర్మూలన**

సన్యాస స్వీకారం తర్వాత ఆయన రాఘవేంద్ర తీర్థులుగా ప్రసిద్ధులయ్యారు. దేశవ్యాప్తంగా సంచరిస్తూ.. ధార్మికతను వ్యాప్తి చేశారు. ఆయన తనను తాను ఒక సేవకునిగా భావిస్తూ నిస్వార్థసేవ చేశారే కానీ, పీఠాధిపతిననే అహంకారం ఎన్నడూ ప్రదర్శించలేదు.

**జీవసమాధి నుంచి చిరస్థాయి సేవ**

రాఘవేంద్రస్వామి 1671లో మంత్రాలయంలో సజీవంగా బృందావన ప్రవేశం చేసి జీవసమాధి అయ్యారు. తాను భౌతికంగా లేకపోయినా, తనను నమ్మిన భక్తులను కంటికి రెప్పలా కాపాడుతానని ఆయన వాగ్దానం చేశారు. మరణం శరీరానికే కానీ ఆత్మకు కాదు, పరోపకారార్థం జీవితాన్ని అంకితం చేస్తే అమరత్వం లభిస్తుంది– అనే సత్యాన్ని ఆ స్వామి చాటుతూనే ఉన్నారు. అలా గురు రాఘవేంద్ర స్వామి జీవితం మానవాళికి క్రమశిక్షణ, దాతృత్వం, దైవభక్తి, పరోపకార బుద్ధి– అనే నాలుగు ప్రధానాంశాలను నేర్పుతోంది.

# ఆయన.. మహా శిల్పి



భారతీయ సంస్కృతిలో నాన్నే ఇంటిపెద్ద. 'పితృదేవోభవ' అన్న ఉపనిషత్ వాక్యాన్ని అనుసరించే రామాయణ, భారత, భాగవతాలన్నీ కూడా తండ్రిని మహోన్నతంగా నిలిపాయి. ధర్మానికి, త్యాగానికి ప్రతీకగా చిత్రించాయి. ఒక్క మాటలో చెప్పాలంటే.. తండ్రి– పిల్లల్ని తీర్చిదిద్దే మహా శిల్పి, కుటుంబ రథానికి సారథి.

పితా స్వర్గః పితా ధర్మః పితాహి పరమం తపః
పితరి ప్రీతి మాపన్న ప్రియంతే సర్వదేవతాః

తండ్రే స్వర్గం, ధర్మం, తపస్సు. తండ్రి సంతోషిస్తే సకల దేవతలూ సంతోషిస్తారన్నది మహాభారతంలోని ఈ శ్లోకానికి అర్థం. కొడుకు తీర్చుకోవాల్సిన మూడు ప్రధాన రుణాల్లో పితృరుణం మొదటిది. జన్మనిచ్చి, పోషించి, జ్ఞానాన్ని ప్రసాదించినందుకు.. తండ్రికి వృద్ధాప్యంలో సేవచేసి వంశకీర్తిని నిలబెట్టటమే పితృరుణం తీర్చుకునే మార్గం. జన్మనిచ్చిన తండ్రితో పాటు మరికొందరిని పితృ సమానులన్నారు.

జనకశ్చోపనేతా చ యశ్చ విద్యాం ప్రయచ్ఛతి
అన్నదాతా భయత్రాతా పంచైతే పితరః స్మృతాః

కన్నతండ్రి, ఉపనయనం చేసిన వ్యక్తి, విద్య నేర్పిన గురువు, అన్నదాత, భయం నుంచి కాపాడిన వ్యక్తి– ఈ ఐదుగురూ తండ్రితో సమానమన్నారు. రామాయణ, భారతాలు జన్మనిచ్చిన తండ్రికి ఎక్కువ ప్రాధాన్యమిస్తే, పురాణాలు తండ్రి ఔన్నత్యాన్ని గౌరవిస్తూనే.. ధర్మం మరింత ముఖ్యమన్నాయి. ఉపనిషత్తులు కన్నతండ్రి కంటే జ్ఞాన ప్రదాత అయిన గురువుకు మొదటి స్థానాన్ని కల్పించాయి.

ధర్మం, త్యాగం, బాధ్యతలకు చిరునామాగా ఉన్న తండ్రి.. తన వ్యక్తిగత కోరికల్ని పక్కనపెట్టి సంతాన రక్షణ కోసం తపిస్తాడు. వారి అభివృద్ధి, ఆధ్యాత్మిక వికాసం కోసం శ్రమిస్తాడు. అయితే ఇందుకు భిన్నంగా.. తమ స్వార్థం, వ్యామోహం, అహంకారాలతో ప్రవర్తించినవారూ ఉన్నారు. వాళ్లు పుత్రుల వినాశనానికి కారణమై.. చెడ్డ తండ్రులుగా చరిత్రలో మిగిలిపోయారు.

# రెండు ప్రాముఖ్యాల పర్వమిది!



బౌద్ధులకు చాలా ముఖ్యమైన పర్వదినం శ్రావణ పౌర్ణమి. ఈ రోజుకు రెండు ప్రాముఖ్యాలున్నాయి. తొలి బౌద్ధ సంగీతి ఏర్పాటయ్యింది, కిరాతకుడైన అంగులీమాలుడు ధర్మదీక్ష తీసుకున్నది కూడా ఈ విశిష్టదినానే. బుద్ధుని మహాపరినిర్వాణం తర్వాత సుభద్రుడు అనే భిక్షువు– 'తథాగతుడు వెళ్లిపోయాడు. ఇక మనం కఠిన నియమాలు పాటించనవసరంలేదు' అని ప్రచారం చేశాడు. ఇటువంటి ప్రకటనల వల్ల బౌద్ధధర్మానికి నష్టం వాటిల్లుతుందని మహాకశ్యపుడు గ్రహించాడు. ఆ సందర్భంలో అతను బుద్ధుని బోధనల్ని యథాతథంగా భద్రపరచాలని నిర్ణయించాడు. ఆ లక్ష్యంతో బుద్ధుని మహాపరినిర్వాణం తర్వాత వచ్చిన శ్రావణ పౌర్ణమి నాడు తొలి బౌద్ధ సంగీతి ఏర్పాటు చేసినట్లు కథనాలున్నాయి.

రాజగృహ సమీపంలోని సప్తపర్ణి.. దీనికి వేదిక అయ్యింది. మగధ చక్రవర్తి అజాతశత్రువు నేతృత్వం వహించాడు. మహాకాశ్యప అధ్యక్షత వహించాడు.


అరహంతులు (రాగ, ద్వేష, మోహాలు లేకుండా పరిపూర్ణ జ్ఞానం పొంది, పునర్జన్మ నుంచి విముక్తి సాధించినవారు) మాత్రమే ఈ సంగీతిలో పాల్గొనాలనేది నిబంధన. ఆనందుడు, ఉపాలితో పాటు వందలాదిమంది అరహంతులు ఇందులో పాల్గొన్నారు. బౌద్ధ భిక్షువులూ, భిక్షుణీలు పాటించాల్సిన విధి విధానాలను ఉపాలి వివరించగా.. వాటిని 'వినయ పిటక'గా ఈ సంగీతిలోనే సూత్రీకరణ చేశారు. బుద్ధుని బోధనలూ, ధార్మిక విషయాలనూ ఆనందుడు చెప్పగా.. వాటిని 'సుత్త పిటక'గా ధ్రువీకరణ చేశారు. ఈ రెండూ అప్పటికి మౌఖికంగానే ప్రచారమై.. అనంతర కాలంలో రాతప్రతులుగా వచ్చాయి. ఈ విధంగా నేటికీ ప్రామాణికమైన రెండు బౌద్ధ గ్రంథాలు ఈ సంగీతి ద్వారా వెలుగు చూశాయి. ఇక రెండో విషయం– బుద్ధుని కాలంలో శ్రావస్తి ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసిన హంతకుడు అంగులీమాలుడు. అటువంటి కిరాతకుణ్ణి బుద్ధుడు అహింసామార్గంతో శాంతింపజేశాడు. ధర్మదీక్ష ఇచ్చి బౌద్ధసంఘంలో చేర్చుకున్నాడు. అలా దీక్ష ఇచ్చింది కూడా శ్రావణ పౌర్ణమి రోజేనని బౌద్ధుల విశ్వాసం. మానవాళి శ్రేయస్సు కోసం గౌతమ బుద్ధుడు బోధించిన ధర్మం నేటికీ వర్ధిల్లుతోంది. శ్రావణ పౌర్ణమిని బౌద్ధులు ఉపవాసదినంగా పాటిస్తారు.

# సాగు సాగు ఏరువాక ..కరవు కనుమరుగయ్యేదాక!

పంచభూతాల సాక్షిగా సాగే వ్యవసాయంలో విష్ణు స్వరూపుడు రైతన్న. ఆ కృషీవలుడి కృషికి ప్రకృతిమాత పలికే స్వాగత గీతిక ఏరువాక. పుట్ల కొద్దీ ధాన్యంతో అన్నదాతకు ఆనందాన్ని పంచి.. అందరి ఆకలి తీరేందుకు అన్నపూర్ణమ్మ చూపే మార్గమిది. సాగు హాయిగ సాగాలని.. ఊరు ఊరంతా హుషారుగా పొలం బాటపట్టే పవిత్ర ముహూర్తమిది. ఏరువాక పున్నమి పేరున భూమాతకు నాగలి చాళ్ల నగలను అలంకరించే అద్భుత సమయమిది.

జ్యేష్ఠ మాసంలో వచ్చే పౌర్ణమినే 'ఏరువాక పౌర్ణమి' అంటారు. ఇది రైతులు అత్యంత భక్తిశ్రద్ధలతో సంబరంగా చేసుకునే వ్యవసాయ పండుగ. అన్నదాతలకు ఎంతో విశిష్టమైన రోజిది. ఏరు అంటే నాగలి, వాక అంటే దున్నడం. వర్షాకాల ప్రారంభంలో.. పొలంలో తొలిగా నాగలితో దున్ని.. వ్యవసాయానికి శ్రీకారం చుట్టడాన్నే ఏరువాక అంటారు. ఈ పండుగ నాడు రైతులు తమకు వ్యవసాయంలో సహాయపడే పశువులను శుభ్రంచేసి.. వాటి కొమ్ములకు రంగులద్దుతారు. రకరకాల పూలతో అలంకరిస్తారు. నాగలి, గొర్రు (విత్తనాలు నాటడానికి, ఎరువులు వేయడానికి ఉపయోగించే వ్యవసాయ సాధనం), పార తదితర వ్యవసాయ పరికరాలకు పసుపు రాసి, కుంకుమ అద్ది పూజిస్తారు.

పొలంలో భూదేవిని పూజించి, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థిస్తారు. పొంగలి, పులగం వండి.. దేవునికి, పశువులకు నైవేద్యంగా



పెడతారు. వ్యవసాయాన్ని పవిత్ర యజ్ఞంలా భావించి, ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే గొప్ప సంప్రదాయమిది.

ఏరువాక పున్నమి.. మానవులు, జంతువులు, ప్రకృతికి మధ్యనున్న అవినాభావ సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది సామాజిక, ఆర్థిక, శాస్త్రీయ దృక్పథాల మేళవింపు. రోహిణి కార్తె ఎండలు ముగిసి, మృగశిర కార్తె ప్రవేశంతో నైరుతి రుతుపవనాలు దేశాన్ని తాకే తరుణమిది. దీన్ని హల పౌర్ణమి, కృషిక పున్నమి అని కూడా అంటారు.

వేదాల్లో ఏరువాక పున్నమిని 'అనడుత్సవం' అనడం కనిపిస్తుంది. క్షేత్రపాలకుణ్ణి స్తుతిస్తూ తొలి దుక్కి దున్నడం అనాదిగా వస్తున్న ఆచారం. విష్ణుపురాణంలో దీన్ని 'సీతా యజ్ఞం' అని వర్ణించారు. సంస్కృతంలో 'సీత' అంటే నాగలి చాలు అని అర్థం. దాన్ని అనుసరించే ఈ పేరొచ్చింది. సిద్ధార్థుని తండ్రి శుద్ధోధన మహారాజు, అలాగే విజయనగర రాజు శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా నాగలి పట్టి ఏరువాకను ప్రారంభించినట్లు తెలియజేసే కథనాలు ప్రచారంలో ఉన్నాయి. అంటే వాళ్లు అన్నదాతలను అంతగా గౌరవించారు.

ఇదొక కొత్త సంవత్సర వేడుక

ఏరువాక పున్నమి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, బంధాలకు కొత్త సంవత్సరం లాంటిది. రైతుల ఇళ్లలో పనిచేసేవారి (పాలేర్లు) పాత కాలపరిమితి ముగిసి, ఈ రోజు నుంచే కొత్త సంవత్సర ఒప్పందాలు ప్రారంభమవుతాయి.

ఏరువాక సాగుతుండగా రైతులు ఆలపించే నాగలి పాటలు, సాగు పాటలు.. తెలుగు జానపద సాహిత్యాన్ని సుసంపన్నం చేశాయి. ఈ పండుగ సందర్భంగా పెళ్లయిన ఆడపడుచులను పుట్టింటికి ఆహ్వానించడం ఆనవాయితీ. అలా వచ్చిన ఆడపడుచులు– తండ్రి, సోదరులు, పశువులకు హారతులు ఇచ్చి శుభకామనలు తెలియజేస్తారు. ఈ రోజున నిర్వహించే బండలాగుడు పోటీలు, ఎడ్ల పందేలు గ్రామీణుల్లో ఉత్సాహాన్ని పెంచేందుకు తోడ్పడతాయి. నైరుతి రుతుపవనాలు విస్తరించే ఈ తరుణాన్ని దేశమంతా వేడుక చేసుకుంటారు. అయితే ప్రాంతీయభేదాన్ని బట్టి పేర్లలో తేడా కనిపిస్తుంది.

తమకు అడుగడుగునా తోడుగా నిలిచే ప్రకృతిని, మూగజీవాలను దైవంగా భావిస్తారు రైతన్నలు. ఆ సంస్కృతీ, సంప్రదాయాలకు ఏరువాక పున్నమి ఒక చక్కని ఉదాహరణ. భూమిని, పర్యావరణాన్ని రక్షిస్తూ, గౌరవిస్తూ, పూజిస్తూ సాగే ఈ సాగు పండుగ.. పాడిపంటల రూపంలోని మహాలక్ష్మి ఆరాధనకు ప్రతిరూపమే.

ఆచారం.. ఆంతర్యం..

జ్యేష్ఠ నక్షత్రంతో కూడిన నిండు చంద్రుడు ఓషధులకు, పంటలకు అధిపతి. చంద్రుని శక్తి భూమిపై ఉన్న వృక్షజాలానికి బలాన్ని ఇస్తుంది. వ్యవసాయ పనులు ప్రారంభించడానికి జ్యేష్ఠ నక్షత్రం ఎంతో అనుకూలమైందని జ్యోతిషశాస్త్రం పేర్కొంది.

తొలకరి చినుకులు పడగానే భూమిని దున్నడం ఆచారం. వేసవి తీవ్రమైన ఎండల అనంతరం.. మొదటి వర్షం పడగానే భూమిని దున్నడం వల్ల మట్టిలోని హానికరమైన వాయువులు బయటకు పోతాయి. భూమికి– నత్రజనిని గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. దుక్కి దున్నేటప్పుడు మట్టి తిరగబడటంవల్ల లోపలున్న హాని కలిగించే పురుగులు, వాటి గుడ్లు బయటపడతాయి. ఆ క్రిములను, అండాలను పక్షులు ఏరి తింటాయి. ఇది సహజసిద్ధమైన తెగుళ్ల నివారణ పద్ధతి. పండుగ రోజున పశువులకు ఆయుర్వేద మందులు తాగించి, వేపనూనె రాయడం ఆచారం. వర్షాకాలంలో వచ్చే.. గాలికుంటు రోగం వంటి అనారోగ్యాల నుంచి మూగజీవాలను కాపాడటమే ఇందులోని ఆంతర్యం.


# సోదర ప్రేమానురాగాల దీపిక

సోదరీ సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీక రాఖీ లేదా రక్షాబంధన్. శ్రావణ పౌర్ణమినాడు చేసుకునే ఈ పండుగ కేవలం ఒక వేడుక కాదు, జీవితాంతం ఒకరికొకరు అండగా ఉంటామని చేసుకునే దివ్య ప్రతిజ్ఞ.

రక్ష అంటే రక్షణ, బంధన్ అంటే బంధం. సోదరి.. తన సోదరుడి శ్రేయస్సును కోరుతూ అతడి కుడి చేతికి రక్షా సూత్రం (రాఖీ) కడుతుంది. ఆ సోదరుడు తనకు సదా రక్షణ కల్పిస్తాడని విశ్వసిస్తుంది. ఈ బంధం రక్తసంబంధానికే పరిమితం కాదు. బంధుమిత్రుల్లో ఎవరైనా సరే.. ఆత్మీయులైన సోదర సమానులకు మహిళలు రాఖీ కట్టి, తమ నిష్కల్మష ప్రేమను చాటుకుంటారు.

ప్రేమ.. రక్షణ..

రాఖీ పండుగ వెనుక చారిత్రక, పౌరాణిక కథలున్నాయి. శిశుపాలుడి వధ సమయంలో శ్రీకృష్ణుడి వేలికి గాయమై రక్తం కారడం చూసిన ద్రౌపది.. తన చీర కొంగును చింపి, వేలికి కట్టు కట్టింది. ఆ క్షణంలో కృష్ణుడు.. ఆమెకు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటానని మాటిచ్చాడు. రక్షాబంధన పర్వదినానికి.. ఈ ఉదంతం మూలమన్నది పండిత వచనం. కాలక్రమేణా దుర్యోధన సభలో ద్రౌపది



వస్త్రాపహరణం జరుగుతున్నప్పుడు.. శ్రీకృష్ణుడు అనంత వస్త్రాన్ని ప్రసాదించి, ఆమె మానాన్ని కాపాడి, తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాడు. సోదర సోదరీ అనుబంధాన్ని చాటడమే కాకుండా.. ఇతరత్రా కూడా రాఖీకి ఎంతో శక్తి ఉందని మరో పౌరాణిక గాథ వివరిస్తుంది. దేవదానవులకు జరిగిన యుద్ధంలో ఇంద్రుణ్ణి కాపాడుకోవడానికి భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు ఒక పవిత్ర సూత్రాన్ని ఆయన చేతికి కట్టింది. అప్పటి నుంచే రక్ష కట్టే సంప్రదాయం ప్రారంభమైందని చెబుతారు.

రక్షాబంధన పర్వదినానికి సంబంధించి మరో కథనం కూడా ప్రసిద్ధి చెందింది. చిత్తూరు రాణి కర్ణావతి– హుమాయూన్ చక్రవర్తికి రాఖీని పంపి, గుజరాత్ సుల్తాన్ బహదూర్ షా దండయాత్రను ఎదుర్కొనేందుకు సాయం కోరింది. శత్రువుల నుంచి తనకు ముప్పు ఉన్నప్పటికీ.. హుమాయూన్ ఆ రాఖీకి గౌరవమిచ్చి.. ఆమెకు రక్షణగా సైన్యాన్ని పంపించాడు. రాఖీ పండుగకి ఇది చారిత్రక ఉదాహరణ.

రక్షాబంధన్ రోజున ఉదయాన్నే తలస్నానాలు చేసి, నూతన వస్త్రాలు ధరించి, పూజలు నిర్వహిస్తారు. సోదరి ఒక పళ్లెంలో దీపం, కుంకుమ, రాఖీ, మిఠాయి, అక్షతలను సిద్ధం చేసుకుంటుంది. అన్న లేదా తమ్ముణ్ణి కూర్చోబెట్టి, నుదుట కుంకుమ దిద్ది, అక్షతలు వేస్తుంది. తర్వాత హారతిచ్చి, అతడి కుడిచేతికి రాఖీ కడుతుంది. ప్రేమతో మిఠాయి తినిపిస్తుంది. సోదరుడు తన శక్తి కొద్దీ డబ్బును లేదా కానుకలను సోదరికి అందించి, జీవితాంతం కాపాడుతానని ప్రమాణం చేస్తాడు.

రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయతను, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే వారధి. సమాజంలో మహిళలకు భద్రత, గౌరవం ఎంతో ముఖ్యమనే సందేశాన్ని రాఖీ గుర్తుచేస్తుంది. కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని, ప్రేమానురాగాలను చాటే ఈ పర్వదినం.. మన సంస్కృతి ఔన్నత్యానికి ప్రతీక.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136